ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
5
శుక్రవారం 1 ఆగస్టు 2025

ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 33.0
కనిష్ఠం : 26.0

యడవల్లిలో నకిలీ ఎరువులు స్వాధీనం

■ లోపలి పేజీలో..

రొయ్యకు ట్రంప్ గండం



- అమెరికాకు ఆక్వా ఎగుమతుల్లో గోదావరి జిల్లాలే టాప్
- 25 శాతం టారిఫ్‌తో ఆక్వా రైతుపై ఎఫెక్ట్
- తగ్గుముఖం పట్టిన రొయ్య ధరలు

స్టాక్ మార్కెట్ కుదేలు

మదుపుదారుల్లో ఆందోళన

■ లోపలి పేజీలో..

వేళకు రారాయె !

ప్రభుత్వ కార్యాలయాల్లో లోపించిన పర్యవేక్షణ

'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో బయటపడిన అలక్ష్యం

మునిసిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ ప్రభుత్వ శాఖ ఏదైనా అధికారులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావడం లేదు. చాలా మంది అధికారులు ఉదయం 10 గంటలకు విధులకు హాజరైతే చాలా త్వరగా వచ్చినట్లు లెక్క. కొందరు 11.30 గంటలు, 12 గంటలకు రావడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. వారిపై పర్యవేక్షణ ఎవరిది..? అధికారులే ఆలస్యంగా వస్తే సిబ్బంది కూడా అదే దారిలో నడుస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం, గ్రామ సచివాలయాలు, విద్యా శాఖ ఉద్యోగులు కార్యాలయాలకు రావడంలో ఆలస్యం కావడంతో సీట్లు ఖాళీగా దర్శమిస్తున్నాయి. అతి తక్కువ మంది సిబ్బంది మాత్రమే కచ్చితమైన సమయానికి విధులకు హాజరవుతున్నారు. జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు విధులకు హాజరయ్యే సమయాలపై ఆంధ్రజ్యోతి పరిశీలన..

■ లోపలి పేజీలో..



కైకలూరు 3వ గ్రామ సచివాలయంలో ఉదయం 11 గంటలు దాటినా సిబ్బంది రాకపోవడంతో ఖాళీగా ఉన్న సీట్లు

నేడు పింఛన్ల పండుగ

- కొత్తగా 4,358 మందికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ

ఏలూరుసిటీ, జూలై 31(ఆంధ్రజ్యోతి):జిల్లావ్యాప్తంగా 2,61,592 మంది పింఛన్‌దారులకు ఆగస్టు నెల పింఛన్ రూ.114.24 కోట్లను శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి పంపిణీ చేయనున్నారు. ఈ రోజు ఎవరైనా తీసుకోని పక్షంలో వారికి శనివారం అందజేస్తారు. జిల్లాలోని 5,303 మంది గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల తోపాటు ఇతర ప్రభుత్వ సిబ్బందితో పింఛన్లను పంపిణీ చేయిస్తున్నట్టు కలెక్టర్ వెట్రిసెల్వి, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు తెలిపారు. ఈసారి కొత్తగా 4,358 స్పౌజ్ పింఛన్లు (వితంతు పింఛన్‌లు) పంపిణీ చేయనున్నారు. దీంతో జిల్లాలో వితంతు పింఛన్ల సంఖ్య 72,622కు చేరింది.

జిల్లాలో కేటగిరీల వారీగా పింఛన్లు

పింఛన్ రకం	లబ్ధిదారులు	పింఛన్ మొత్తం
అభయహస్తం	4,569	23,63,000
అమరావతి లాండ్‌లెస్‌పూర్	7	35,000
డప్పుకళాకారులు	2,016	81,16,000
విభిన్నప్రతిభావంతులు	32,836	20,01,66,000
మత్స్యకారులు	6,091	2,53,04,000
కళాకారుల పెన్షన్	162	6,68,000
వృద్ధాప్య	1,25,220	51,22,08,000
సైనిక్ వెల్ఫేర్	15	75,000
సింగిల్ ఉమెన్	8,241	3,37,56,000
కల్లుగీత కార్మికులు	4,479	1,81,08,000
చర్మకారులు	1,652	66,52,000
ట్రాన్స్‌జెండర్	75	3,36,000
నేత కార్మికులు	1,103	44,84,000
వితంతు	72,622	29,86,60,000
డీఎంహెచ్‌వో	2504	3,15,20,000
మొత్తం	2,61,592	114,24,51,000

సుఖీభవ..సిద్ధం

రేపు అట్టహాసంగా పంపిణీకి సిద్ధం



- కేంద్ర, రాష్ట్రాలు ఉమ్మడిగా చొరవ
- తొలి విడతకు అంతా ఓకే
- అర్హులైన వారందరికీ అందించాల్సిందే : సీఎం చంద్రబాబు
- జిల్లా కలెక్టర్లతో వీసీలో ఆదేశం
- పెట్టుబడి సాయం అందిస్తున్నాం : మంత్రి సారథి

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

అన్నదాత సుఖీభవ కింద జిల్లాలో మండలాల వారీగా అర్హులైన రైతులను గుర్తించారు. కేంద్రం పీఎం కిసాన్ సొమ్ములు, రాష్ట్ర వాటాగా మరి కొంత జోడించి శనివారం రైతు ఖాతాల్లో వేసేందుకు ముహూర్తం పెట్టాయి. అన్నదాత సుఖీభవ సొమ్ములు ఖాతాల్లో వేయడమే తరువాయి అంటూ నెల రోజుల నుంచి తెగ ఊరి స్తున్నా రు. ఈకేవైసీ నమోదు చేయించుకున్నారా లేదా, అంటూ రైతులను బ్యాంకులకు తరిమారు. జూన్ మాసం నుంచి ఇది సాగుతూనే వచ్చింది. ఏరువాక పున్నమి నుంచే పొలం పనులు ప్రారంభమయ్యాయి. అంతకంటే ఒకరోజు ముందుగానే సుఖీభవ సొమ్ములు బ్యాంకుల్లో తమ ఖాతాల్లో చేరతాయని, కనీసం నాట్లుకు ఈ సొమ్ములు ఆసరా అవుతాయని ఆశపడ్డారు. మూడు వారాలుగా సుఖీభవ ఎప్పుడు సాధ్యమో తేదీ లను ప్రకటించారు. తీరా చూస్తే ఆ తేదీకి అంతా తూచ్. వాస్తవానికి అన్న దాత సుఖీభవ పథకం కేంద్ర, రాష్ట్రాల వాటాతో ముడిపడి ఉంది. జాప్యం అనివార్యమైతే దానికి గల కారణాలను ప్రకటించాల్సింది పోయి, దాన్ని దాచిపెట్టి పదేపదే ముహూర్తాలు తప్పడం ప్రభుత్వ ప్రతిష్ఠను దిగ జారుస్తూనే వచ్చింది. జూన్, జూలై మాసాలు గడిచి ఆగస్టు రెండో తేదీన మరో ముహూర్తం ఖరారు చేశారు. కచ్చితంగా అదే తేదీన రైతు ఖాతాలో జమ కావడం ఖాయమంటూ మరోసారి అధికారిక ప్రకటన వెలువడింది. జిల్లా కలెక్టర్లతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం రైతు ఖాతాల్లో సుఖీభవ సొమ్ములు జమ అయ్యేలా అధికారులను నిర్దేశించారు.



సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి

జిల్లా రైతులకు రూ.111 కోట్లు

ఏలూరు జిల్లావ్యాప్తంగా అర్హులైన రైతులందరికి 111 కోట్ల 52 లక్షల 61వేలు వారి ఖాతాల్లో జమ చేసేందుకు సన్నాహాలు ఆరంభం అయ్యాయి. అన్నదాత సుఖీభవ కింద రైతులు లక్షా 64 వేల 270 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 4 వేల 863లను తిరస్కరించారు. ఇవి పోను మిగతా లక్షా 59 వేల 323 మంది (మిగతా 8వ పేజీలో)



విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు

కొల్లేరును పరిరక్షించుకుందాం

- రైతులతో డిప్యూటీ స్పీకర్ రఘురామ, ఎమ్మెల్యేలు కామినేని, పత్సమట్ల

ఉంగుటూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి):పర్యావరణానికి భవిష్యత్తులో ఎటువంటి ఆటంకం కలుగకుండా కొల్లేరు జిరాయితీ భూముల రైతులు సంప్రదాయ వ్యవసాయం చేసుకోవాలి. పక్షులతోపాటు మానవులు బతకడం కోసం మానవతా కోణంలో కొల్లేరును కాపాడుకుందాం' అని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు కోరారు. కొల్లేరు జిరాయితీ భూముల రైతులతో ఉంగుటూరు ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం సమావేశమై వారి సమస్యలు ఆలకించి, దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల పర్యటించిన కేంద్ర సాధికారిక కమిటీ ఇవ్వనున్న నివేదిక రైతులకే అనుకూలంగా ఉండవచ్చన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఉంగుటూరు నియోజకవర్గంలోని 13 వేల ఎకరాల్లో జిరాయితీ భూములు ఉన్నాయన్నారు. ఈ భూముల్లో సాగు అనేది అధిక శాతం ప్రజలు బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవనమని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పర్యావరణం దెబ్బతినకుండా కొల్లేరును కాపాడాలన్నారు. సంప్రదాయ వ్యవసాయం చేయాలని సూచించారు. ఉండి, ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు కైకలూరు నియోజకవర్గాల ప్రజల కోసం ఆయా ప్రజా ప్రతినిధులు కృషి చేయడంతో పాటు సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకువెళతామని తద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని ఆర్‌ఆర్‌ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న నైట్ వాచ్‌మెన్ల సంఘ నాయకులు

4న విజయవాడలో నైట్ వాచ్‌మెన్ల ధర్నా

ఏలూరు అర్బన్, జూలై 31(ఆంధ్రజ్యోతి):బకాయి జీతాలు, ఇతర డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా 5,333 హైస్కూళ్లలో పనిచేస్తున్న నైట్ వాచ్‌మెన్లు ఆగస్టు 4న విజయవాడ పాఠశాల విద్య డైరెక్టరేట్ వద్ద మహాధర్నాను నిర్వహించనున్నారు. పెండింగ్‌లోని ఐదు నెలల జీతాల బకాయిలను చెల్లించాలని డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఏపీ నైట్ వాచ్‌మెన్ల కమిటీ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా నాయకులు కె.బుచ్చిబాబు, కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. సాయంత్రం నాలుగు నుంచి మర్నాడు ఉదయం తొమ్మిది గంటల వరకు విధులు నిర్వర్తిస్తున్నామని, తమకు నెలకు ఇస్తున్న గౌరవ వేతనం ఆరు వేలను పది వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష

ఏలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి):జిల్లాలో ఈనెల 15న జరిగే 79వ భారతదేశ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో పంద్రాగస్టు వేడుకలపై ఆమె సమన్వయ అధికారులతో గురువారం సమీక్షించారు. జేసీ మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, వీఐపీలకు ప్రత్యేక సిట్టింగ్, శానిటేషన్, తాగునీరు తదితర ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. డీఆర్వో వి.విశ్వేశ్వ రరావు, సీపీవో వాసుదేవరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, పశుసంవర్థకశాఖ జేడీ గోవింద రాజులు, డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, డీపీవో కె.అనురాధ పాల్గొన్నారు.

రేపు డీడీఆర్‌సీ సమావేశం

ఏలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి):జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ(డీడీఆర్‌సీ) సమావేశం ఈ నెల రెండో తేదీ శనివారం నిర్వహించనున్నారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు పాల్గొంటారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉపాధి హామీ, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, పంచాయతీరాజ్, తదితర శాఖలు చేపట్టిన పనుల ప్రగతిపై సమీక్షించనున్నారు.

బీసీలకు సోలార్ వరం

- సబ్సిడీపై సూర్యఘర్ పథకం అమలు
- ఆసక్తి గలవారి నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు రూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఏ ఇంటికైనా నెల వచ్చిందంటే భయపెట్టేది కరెంటు బిల్లే. గృహ విద్యుత్ దాదాపుగా వినియోగదారులకు భారంగానే మారుతోంది. ఈ నేపథ్యంలో గృహ వినియోగదారులు స్వయంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటే కరెంటు బిల్లు బెడద లేకుండా హాయిగా ఉండొచ్చు. కేవలం విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడమే కాదు. మనం వాడుకోగా మిగిలిన కరెంటును ఎంచక్కా డిస్కమ్‌లకు అమ్మి సొమ్ము చేసుకునే ప్రయోజనం కూడా ఉంటుంది. భవిష్యత్ విద్యుత్ అవసరాల దృష్ట్యా కేంద్రం సరికొత్త విధానాలను అమల్లోకి తెచ్చింది. అందులో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తోంది. సోలార్ విద్యుత్ తయారీకి సబ్సిడీ, రుణ సదుపాయం కల్పించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు మరో వరం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ బిజిలి యోజన ద్వారా ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా బంపర్ ఆఫర్‌తో రాయితీలు ప్రకటించింది. ఒక కిలో వాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే రూ.30వేలు, రెండు కిలో వాట్స్‌కు రూ.10వేలు, మూడు కిలో వాట్స్‌కు రూ.78వేలు రాయితీలు ప్రకటించింది. తద్వారా బీసీలకు అధికంగా సబ్సిడీ పొందే అవకాశం లభించింది. ముఖ్యమంత్రి సౌర విద్యుత్ విషయంలో కొన్ని కీలక ప్రకటనలు చేస్తూ ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10వేల ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ముఖ్యంగా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్స్ వరకు విద్యుత్ ఉచితంగా పొందే సోలార్ సిస్టం ఏర్పాటుకు ప్రభుత్వమే నూరుశాతం రాయితీపై వాటిని ఏర్పాటు చేయనుంది. దీనిని విస్తృతపరిచే ప్రక్రియలో భాగంగా ముఖ్యమంత్రి బీసీలకు ప్రత్యేకంగా సబ్సిడీని ప్రకటించారు. ఉదాహరణకు మూడు కిలోవాట్స్ సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు రూ.రెండు లక్షలు ఖర్చు అవుతుంది. అయితే ఆ మొత్తాన్ని దరఖాస్తు చేసుకున్న బీసీ వినియోగదారులకు ముందుగానే బ్యాంకు ద్వారా రుణం ఇప్పిస్తారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతితో రుణం పొందిన వారంలో గాని మీటరు ఏర్పాటు చేసిన అతి తక్కువ కాలంలోనే ప్లేట్స్ ఏర్పాటు చేస్తారని ట్రాన్స్‌కో అధికారులు ఇంటింటి ప్రచారం ద్వారా తెలియజేస్తున్నారు. మూడు కిలోవాట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలు సబ్సిడీ అందించనుండగా కేంద్ర ప్రభుత్వం రూ.78వేలు సబ్సిడీ ఇవ్వనుంది. దీంతో వినియోగదారునికి రూ.1.02 లక్షలకే సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. సబ్సిడీ సొమ్మును వినియోగదారుని బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణానికి కేవలం రూ.50పైసలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.



దరఖాస్తు సేకరణకు గడువు లేదు..

సబ్సిడీపై సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోదలిచిన బీసీ వినియోగదారులు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఏది లేదని నిరంతర ప్రక్రియగా పథకం అమలు జరుగుతుందని ఏలూరు రూరల్ ఏఈ నరసయ్య తెలిపారు.

పీడీఎస్ బియ్యంపై విజిలెన్స్!

జోరుగా రేషన్ దందా

- ఏడాదిలో 2,526 క్వింటాళ్ల బియ్యం పట్టివేత
- ఉమ్మడి జిల్లాలో రూ.కోట్ల విలువైన బియ్యం నిల్వలు సీజ్



చింతలపూడి వద్ద అక్రమంగా బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు(ఫైల్)

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం మారినా.. సరుకుల పంపిణీలో పద్ధతి మార్చినా రేషన్ మాఫియాకు కళ్లెం పడడం లేదు. వైసీపీ హయాంలో చక్రం తిప్పిన వారు ఇప్పుడు కూడా హవా కొనసాగిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక విజిలెన్స్ నిఘా పెంచారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా గత ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారులు ఉక్కుపాదం మోపారు. వందకు పైగా అధికార బృందాలు దాడులు చేయగా, మొత్తం 2,526 క్వింటాళ్ల బియ్యం నిల్వలను సీజ్ చేశారు. వీటి విలువను బ్లాక్ మార్కెట్‌లో సుమారు రూ.కోటి పైనే ఉంటుందని అధికారులు అంచనా వేశారు. జిల్లా సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాలకు తరలిఉంటే అదీ దాదాపుగా రూ.30 కోట్ల పైనే ఉంటుందని అంచనా. చింతలపూడి, ఏలూరు, నూజివీడు, చాట్రాయి, నరసాపురం, సిద్ధాంతం, తణుకు ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై దాడులు చేశారు. ఈ సందర్భంగా 24 మందిపై క్రిమినల్ కేసులను ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు చేయించారు. వ్యాన్లు, లారీలను మొత్తం 18 వరకు సీజ్ చేశారు. ప్రభుత్వం వ్యాన్ల ద్వారా సరఫరా జరిగినప్పుడే ఎక్కువగా జరగ్గా, ఇటీవల ఒకటి, రెండు కేసులు డీలర్ల ద్వారా జరిగినవి బయటపడ్డాయి. నియోజకవర్గాల వారీగా ముఠాలు ఏర్పాటు చేసుకుని దందాలు చేస్తున్నారు. జిల్లాలో ఏడాది కాలంలో 6ఏ కేసులు అధికసంఖ్యలో నమోదయ్యాయి. రేషన్ బియ్యం పక్కదారి విషయంలో కార్డుదారుల నుంచి రూ.15కు చొప్పున (మిగతా 8వ పేజీలో)

పీ-4.. మార్గదర్శులకు ఒత్తిడి లేదు : కలెక్టర్

ఏలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి):జిల్లాలో పీ-4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విషయంలో మార్గదర్శులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు వివరించారు. సచివాలయం నుంచి సీఎస్ గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో మాట్లాడారు. జిల్లా కార్యక్రమం తీరును కలెక్టర్ ఆయనకు వివరించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ పి.ధాత్రిరెడ్డి పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు తమ గోడు వినిపిస్తున్న కొత్తగూడెం రైతులు

రీ సర్వే తప్పుల తడక

- రద్దు చేయాలని నూజివీడు సబ్ కలెక్టర్ ఎదుట కొత్తగూడెం రైతుల ఆవేదన

చాట్రాయి, జూలై 31(ఆంధ్రజ్యోతి): 'తప్పులతడక భూముల రీసర్వేతో అన్నీ కోల్పోయాం. రికార్డుల్లో పేర్లు, భూములు గల్లంతయ్యాయి. రీసర్వే రద్దు చేసి మళ్లీ కొత్తగా భూముల సర్వే జరిపించి న్యాయం చేయాలి' అని నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్‌ని కొత్తగూడెం రైతులు వేడుకున్నారు. చాట్రాయి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సబ్ కలెక్టర్ కొత్తగూడెం రీసర్వే బాధిత రైతులతో సమావేశమయ్యారు. బాధిత రైతులు మాట్లాడుతూ కొత్తగూడెం పంచాయతీలో 1,440 ఎకరాలు వ్యవసాయ భూములు ఉండగా 840 ఎకరాలు భూముల రీసర్వేలో తప్పులు నమోదయ్యాయని, ఫలితంగా వందల మంది రైతుల భూములు రికార్డులలో గల్లంతు అయ్యాయని ఆవేదన వ్యక్త చేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం తహసీల్దార్ వద్ద ఉన్న 25 మంది రైతుల ఫైల్స్ వెంటనే జేసీకి పంపుతానని, అదనపు సిబ్బందిని డిప్యూటేషన్‌పై కొత్తగూడెం పంపి ఫీల్డ్ మీద ఉన్న రైతుల పేర్లు రికార్డుల్లో నమోదు చేయించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇన్‌చార్జి తహసీల్దార్ భద్రు, డీటీ ఈశ్వరరావు, టీడీపీ నాయకులు మలగలపల్లి సుబ్రహ్మణ్యం, యర్రా రాజమోహనరావు, బాధిత రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వేళకు రారాయె !



కైకలూరు ఎంఈవో కార్యాలయంలో ఉదయం 11 గంటలైనా హాజరుకాని అధికారి

ప్రభుత్వ కార్యాలయాల్లో సమయ పాలనపై ఆంధ్రజ్యోతి విజిట్

ప్రభుత్వ కార్యాలయాలు.. 10 గంటల నుంచే అధికారులు, సిబ్బంది హాజరుకావాలి. ప్రజా అవసరాల నిమిత్తం అందుబాటులో ఉండాలి. సెలవుపై ఉంటే సరేసరి. లేకుంటే సమయపాలన పాటించి తీరాల్సిందే. కానీ జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో చాలా కార్యాలయాల్లో కొందరు గాడితప్పి వ్యవహరిస్తున్నారు. విధులపట్ల అలక్ష్యం వహిస్తున్నారు. సమయపాలన పక్కన పెట్టేశారు. పర్యవేక్షించాల్సిన యంత్రాంగం కంటికి కనిపించదు. గాలివాటంలా కార్యాలయాలు పనిచేస్తున్నాయి. కొన్నిచోట్ల బినామీలే కార్యాలయాల్లో తిష్టవేసి రాజభోగం అనుభవిస్తున్నారు. మరికొన్ని చోట్ల మా ఇష్టం.. మాది అనే ధోరణి. ఇష్టం వచ్చినప్పుడు రావచ్చు...పోవచ్చు. క్యాంపుల పేరిట మరికొందరు గాయబ్. ఆఫీసులు తెరిచే ఉంటాయి గానీ ఖాళీ కుర్చీలు, టేబుళ్లే దర్శనమిస్తాయి. అయ్యగారి కోసం లైట్లు, ఫ్యాన్లు మాత్రం వేసే ఉంచుతారు. ఇంకోవైపు ఉద్యోగమే పరమావధిగా భావించిన వారంతా తక్కువ సమయానికి హాజరుకావడం అంతే విజ్ఞతతో రోజూవారీ పనులను చక్కబెట్టడం స్పష్టంగా కనిపించింది. నియోజకవర్గ కేంద్రాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలు కొన్నింటిని 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసినప్పుడు ఇవన్నీ బయటపడ్డాయి.
(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)



నరసాపురం మునిసిపాల్టీలోని రెవెన్యూ విభాగంలో ఉదయం 10.45కు ఖాళీగా ఉన్న కుర్చీలు

మునిసిపల్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు

నరసాపురం టౌన్ (ఆంధ్రజ్యోతి) : నరసాపురం పురపాలన అస్తవ్యస్తంగా మారింది. ప్రతి కౌన్సిల్ సమావేశంలో అధికారుల తీరును కౌన్సిలర్లు ఎండగడుతున్నా ఉద్యోగుల తీరు మాత్రం మారడం లేదు, సమయ పాలన పాటించరన్న వాదనలు వినిపిస్తున్నాయి. 'ఆంధ్రజ్యోతి' గురువారం చేపట్టిన విజిట్‌లో ఈ విషయం మరోసారి బయటపడింది. ఉదయం 10.45 సమయం అయినా చాలా విభాగాల్లో కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. రెవెన్యూ సెక్షన్‌లో ఆర్వో మురళీ ఒక్కరే ఛాంబర్‌లో కనిపించారు.ఇక టౌన్ ప్లానింగ్‌లో కూడా ఉద్యోగి మాత్రమే సీటులో ఉన్నారు. కొందరు ఉద్యోగులు బయోమెట్రిక్ వేసి కింద ముచ్చట్లు పెట్టుకోవడం కనిపించింది.



బయోమెట్రిక్ వేసి బయట ముచ్చట్లు



తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి

పాలకొల్లు తహసీల్దార్ కార్యాలయంలో పోస్టులు ఖాళీ

పాలకొల్లు అర్బన్ (ఆంధ్రజ్యోతి): పాలకొల్లు తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకూ ఆంధ్రజ్యోతి పరిశీలించింది. తహసీల్దార్ దుర్గా కిషోర్ భూముల రీసర్వే నిమిత్తం గ్రామాలకు వెళ్లడంతో తహసీల్దార్ చాంబర్ తెరవలేదు. సూపరింటెంటెంట్, డిప్యూటీ తహసీల్దార్ కూడా తహసిల్దార్‌తో పాటు క్యాంప్‌లో ఉన్నారు. ఆర్ఐ , ఏఎస్‌వో పోస్టు ఖాళీగా ఉన్నాయి. సీఎస్‌డీటీ ఇన్‌చార్జి కావడంతో కార్యాలయానికి రాలేదు. ఇక సీనియర్ అసిస్టెంట్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్‌లు విధుల్లో ఉన్నారు. ఇద్దరు అటెండర్లకు ఒకరు విధుల్లో ఉండగా మరో పోస్టు ఖాళీ. ముగ్గురు వ్యక్తులు వచ్చి అధికారులు లేకపోవడంతో వెళ్లిపోయారు. పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటిస్తూ తమ విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉదయం 10 గంటలకే కార్యాలయానికి వచ్చారు. మిగతా సిబ్బంది కూడా సమయానికి వచ్చారు. మున్సిపాలిటీలో వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు కూడా సమయానికి వచ్చారు.

ఆచంటలో అంతా సవ్యం

ఆచంట (ఆంధ్రజ్యోతి): ఆచంట తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి గురువారం కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు కూడా ఉదయం 10.30 నుంచి 11 గంటల మధ్యలోనే విధులకు వచ్చారు. ఉదయం 10 గంటలకు ముందే సబార్డినేట్‌లు ఆఫీసు తెరిచారు.



తణుకు మునిసిపల్ కార్యాలయంలో తెరుచుకోని కౌంటర్

తణుకు మునిసిపాలిటీలో బిల్లు కౌంటర్ మూత

తణుకు (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కార్యాలయం బిల్ కౌంటర్ వద్ద ఉదయం పదిన్నర సమయం అయినా కూడా సంబందించి సీటు ఖాళీగా దర్శనమిచ్చింది. పన్నులు కట్టేవారు కోసం కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు ఉంటాయి. అయితే ఇక్కడ మాత్రం అవేమీ కనిపించవు. ఇదే విషయంపై మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌ను సంప్రదించగా వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ప్రతి రోజు 8 గంటలకు కౌంటర్ తెరవాలని ఆదేశించారు. బిల్లులు చెల్లించే వారికి ఎలాంటి అసౌకర్యం కలగవద్దని తెలిపారు.



10వ వార్డు సచివాలయంలో సాయంత్రం 4 గంటలకే సీట్లు ఖాళీ..

అంతా ఉద్యోగ విరమణ కార్యక్రమంలో..

తాడేపల్లిగూడెం (ఆంధ్రజ్యోతి) : తాడేపల్లిగూడెం పట్టణంలో 35 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో పనిచేసే ఉద్యోగులు వారి కార్యాలయాల్లో బయోమెట్రిక్ వేసుకుని విధులకు డుమ్మా కొట్టేశారు. సచివాలయ ఉద్యోగుల తీరుపై అసలే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సచివాలయ ఉద్యోగుల్లో 80 శాతం మంది ఉదయం 11 గంటలకు కార్యాలయాల్లో కనిపించ లేదు. తాడేపల్లిగూడెంలో మున్సిపాల్టీలో మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ సెక్షన్‌లో ఒక్కరు కూడా ఉదయం 11.30 గంటలకు సీట్లో లేరు. విషయమేమిటా అని ఆరా తీస్తే మునిసిపల్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు గురువారం ఉద్యోగవిరమణ చేశారు. దీంతో కార్యాలయంలో పనిచేసే అధికారులు, సిబ్బంది 80 శాతం వరకు విధులకు డుమ్మా కొట్టేశారు. వీరంతా ఫంక్షన్‌కు హాజరైనట్టు తెలిసింది.

ప్రభుత్వ కార్యాలయాల్లో లోపించిన పర్యవేక్షణ

చాలాచోట్ల సమయపాలన పాటిస్తే ఒట్టు

వెక్కిరిస్తున్న ఖాళీ కుర్చీలు, టేబుళ్లు

ఆకస్మిక తనిఖీలేవి.. నిర్లక్ష్యానికి మందేది ?

'ఆంధ్రజ్యోతి' విజిట్‌లో బయటపడిన అలక్ష్యం

ఏలూరులో అంతా సమయానికే..

ఏలూరుసిటీ (ఆంధ్రజ్యోతి): గురువారం ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటల వరకు జిల్లా కేంద్రమైన ఏలూరులోని నాలుగు ప్రభుత్వ కార్యాలయాలను ఆంధ్రజ్యోతి విజిట్ చేసింది. జిల్లా పరిషత్ కార్యాలయం, డీపీవతో , విద్యుత్ , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయాలను విజిట్ చేయగా సమయానికే ఉద్యోగులు వచ్చారు. సెలవు పెట్టిన ఉద్యోగులు మినహా మిగిలిన వారందరూ సమయానికే హాజరయ్యారు.



ఉంగుటూరు విద్యాశాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

పదిన్నర అయినా రాలేదు

ఉంగుటూరు(ఆంధ్రజ్యోతి) : ఉంగుటూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం ఉదయం పదిన్నర సమయంలో కూడా సంబంధిత ఉద్యోగులు రాలేదు. తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించగా రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, సర్వేయర్, విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారుల కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. సిబ్బందిని ఆరాతీయగా గురువారం మండలంలో ఎమ్మెల్యే పర్యటనలో ఉన్నారన్నారు. ఇన్‌చార్జిగా ఉన్న ఎంఈవో-2 ఎమ్మెల్యే వెంట ఉన్నారని సంబంధిత కార్యాలయ ఉద్యోగిని శ్రీదేవి వివరణ ఇచ్చారు.

కైకలూరులో అందిరిదీ ఒకటే బాట

కైకలూరు (ఆంధ్రజ్యోతి): కైకలూరులో ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన పాటించడం లేదు. ఉదయం 11 గంటలైనా మండల కార్యాలయాల్లో విధులకు హాజరు కాలేదు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ 11 గంటలు అయినా విధులకు హాజరు కాలేదు. మండల విద్యాశాఖాధికారి 11 గంటలు దాటినా కార్యాలయానికి రాలేదు. కైకలూరు 3వ వార్డు సచివాలయంలో 10 గంటలకు హాజరు కావాల్సి ఉండగా 11 గంటలు దాటినా పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ సిబ్బంది ఎవరూ కూడా విధులకు హాజరుకాలేదు. ఆ సమయంలో వివిధ అవసరాలపై వచ్చిన ప్రజలు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తిరిగి వెళ్లిపోయారు. ఉదయం 10గంటలు కల్లా ఆయా కార్యాలయాల్లో ఫేస్‌యాప్ ద్వారా ఆన్‌లైన్లో విధులకు హాజరైనట్లు చూపించాల్సి ఉన్నప్పటికీ అధికారులు 11 గంటలు దాటినా హాజరుకాలేదు.

తలుపులు కూడా తీయలేదు



దెందులూరు (ఆంధ్రజ్యోతి) : పర్యవేక్షణ లేకపోవడంతో సచివాలయాల్లో ఉద్యోగులు సమయానికి రావడం లేదు. మండలంలోని పోతునూరు వైద్య ఉప కేంద్రంలో గురువారం ఉదయం 11 గంటల నుంచి 12.45 నిమషాల వరకు కనీసం తలుపులు తీయలేదు. దీనిపై అధికారులను వివరణ కోరగా ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు ఫీల్డ్‌కు వెళ్లారని తెలిపారు. అయితే ఆసుపత్రికి వచ్చేవారు ఇబ్బందులు పడకుండా ఒక్కరైనా ఉండే విధంగా చూస్తామని తెలిపారు.

సెలవులో చింతలపూడి తహసీల్దార్



చింతలపూడి (ఆంధ్రజ్యోతి) : గురువారం ఉదయం 11 గంటలకు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని విజిట్ చేసింది. రెండు రోజులుగా తహసీల్దార్ ప్రమద్వర సెలవులో ఉన్నారు. ఆమె ఏలూరులో నివాసం ఉంటున్నారు. ఇన్‌చార్జిగా డిప్యూటీ తహసీల్దార్ వ్యవహరిస్తున్నారు. వీఆర్వో, కార్యాలయ సిబ్బంది మాత్రం యధావిధిగా విధులకు హాజరయ్యారు. బయట అర్జీదారులుగాని, పనుల మీద వచ్చిన వారు గాని ఎవరూ లేరు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం విజిట్ చేయగా సబ్ రిజిస్ట్రార్ ఇటీ వలే కొత్తగా జాయిన్ అయ్యారు. సిబ్బంది ఉదయం 11 గంటలకు వచ్చారు.

చూడి గేదె కాలికి శస్త్ర చికిత్స

నాలుగు గంటల పాటు ఆపరేషన్

ఖరీదైన పరికరాలు తక్కువ ఖర్చుకే..

పాడి రైతులకు అండగా తణుకు పాలీ క్లినిక్



గేదె కాలికి వైద్యం చేసిన డాక్టర్లు, సిబ్బంది

తణుకు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పశు వైద్యం అందించడంలో తణుకులోని రాష్ట్ర పశు ఆరోగ్య సంస్థ(పాలీ క్లినిక్) ఎంతో ప్రత్యేకత ఉంది. పశువులకు సాధారణ వైద్యంతో పాటు ఎలాంటి శస్త్ర చికిత్సలు చేయాలన్నా జిల్లాలోనే రిఫరల్ ఆసుపత్రిగా పేరు పొందింది. రెండు రోజులు క్రితం చాగల్లు మండలం బ్రాహ్మణ గూడెం గ్రామానికి గ్రామానికి చెందిన గారపాటి భాస్కరరావుకు చెందిన గేదెలు పొలంలో మేత మేస్తున్నాయి. ఒకటి రోడ్డు పక్కన పచ్చగడ్డి మేస్తుండగా అటు వెళుతున్న లారీ కుక్కను తప్పించబోయి పక్కనే ఉన్న ఎనిమిది నెలల చూడి గేదెను ఢీకొట్టింది. దీంతో వెనుక భాగానికి చెందిన కుడి కాలు నుజ్జునుజ్జు అయ్యింది. ప్రమాదం జరిన తర్వాత సమీపంలోని కలవ లపల్లి పశువుల ఆసుపత్రికి తీసుకెళ్ళడంతో అక్కడ వైద్యులు నేరుగా తణుకు ఆసుపత్రికి తీసుకెళ్ళాలని సూచించడంతో తణుకు తీసుకు వచ్చారు. ఆసుపత్రిలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాదు ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. రేమాల శ్రీధర్ ఆధర్యంలో నాలుగు గంటలు శ్రమించి కాలికి ఆపరేషన్ చేశారు. ఆపరేషన్‌లో అతి తక్కువ కాలంలోనే పశువు సాధారణ స్దితికి వచ్చేలా చేయడంలో డాక్టర్ శ్రీధర్ కృషి ఎనలేనిదని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఆపరేషన్‌లో ఉపయోగించిన లిజార్ రింగ్‌లు ఖరీదైనవి. వాటిని రైతులు ఖర్చుపెట్టే పరిస్తితి ఉండదు. దానికి సంబంధించి రైతు లకు మేలు చేసేలా టీవీఐడీఎస్ (తణుకు వెటర్నరీ ఇన్‌స్టిట్యూషన్ డవలెప్‌మెంట్ సొసైటీ ఛైర్మెన్ ముళ్ళపూడి నరేంద్రనాథ్ ఆర్థిక సాయంతో లిజారో రింగ్‌లను అందించారు. దీంతో తక్కువ ఖర్చుతోనే రింగ్‌లు ఏర్పాటు చేయడంతో రైతులకు మేలు జరుగుతోంది.

నయమవుతుందని అనుకోలేదు



మా గేదెకు వంద శాతం డాక్టర్లు మేలు చేశారు. ప్రమాదం జరిగినపుడు గేదె కాలు నుజ్జు అయ్యింది. కాలు పనిచేస్తుందో లేదో అని ఆందోళన చెందాను. కాని ఇక్కడ డాక్టర్లు నాలుగు గంటలు పాటు శ్రమించి ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేసిన గంటల వ్యవధిలోనే రింగ్‌లు ఏర్పాటు వల్ల నెమ్మదిగా నడవడం చూసి చాలా ఆనందం వేసింది.

-గారపాటి భాస్కరరావు, రైతు

వీధి పశువుల వీరంగం

మొగుల్తూరులో నిత్యం ప్రధాన రహదారిపై ప్రమాదాలు



మొగల్తూరు,జూలై 31 (ఆంధ్రజ్యోతి): ప్రధాన రహదారులు, ప్రధాన కూడళ్ళలో గోవుల సంచారంపై స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మొగల్తూరు మండలం మీదుగా జాతీయ రహదారి విస్తరించింది. జాతీయ రహదారితో పాటు మండల కేంద్రమైన మొగల్తూరు ప్రధాన కూడలి, వివిధ గ్రామాల్లో గల కూడళ్ళలో గో సంచారం ఎక్కువైంది. ఆవులు, గిత్తలు, ఆబోతులను వాటి యజమానులు వాటికి పశు గ్రాసం, లేదా ఇతర ఆహారాలు అందించకుండా రాత్రి, పగలు తేడా లేకుండా రోడ్లుపై వది లేస్తున్నారు. రోడ్లపైకి వచ్చిన పశువులు పోట్లాడుకుంటూ స్థానికుల వాహనాలు ఢీకొనడం, మార్కెట్‌కు వచ్చేవారిపై ఆకలి మంటలతో దాడులు చేస్తున్నాయి. దీంతో పలువురు గాయాలపాలై నడుం, కాళ్ళు విరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. గురువారం రాత్రి మొగల్తూరు ప్రధాన కూడలి మసీదు సెంటర్‌లో రెండు ఆబోతులు పొట్లాడుకున్నాయి. మసీదు వద్ద పార్కింగ్ చేసిన రెండు బైక్‌లను ధ్వంసం చేశాయి. పొట్లాటను ఆపబోయిన ఇరువురు వ్యక్తులపై దాడి చేశాయి.

ఈ-క్రాప్ ఇక్కట్లు

యాప్ సమస్యతో ఇబ్బంది పడుతున్న సిబ్బంది

చేల వద్ద రైతుల పడిగాపులు

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఇక్రాప్ సమస్యతో వ్యవసాయ శాఖ సిబ్బంది సతమతమవుతున్నారు. గతంలో ఇ-క్రాప్ సర్వే నెంబర్‌కు 200 మీటర్ల దూరం వరకూ కో-ఆర్డినేట్స్ విజయవంతం అయ్యేది. కానీ ప్రస్తుతం ఆ యాప్‌లో 20 మీటర్లకు కుదించడంతో ఇటు సిబ్బంది ఇబ్బంది పడుతుంటే ఇక్రాప్ కావడంలేదని రైతులు మదనపడు తున్నారు. ముఖ్యంగా ఈ ఇక్రాప్ అయితే తప్ప తమకు ఇన్సూరెన్స్ కావడం లేదని రైతుల్లో గుబులు చెందుతున్నారు. తాజాగా తాడే పల్లిగూడెం మండలం జగన్నాధపురంలో ఇ-క్రాప్ చేయించుకోవడానికి రైతులు మూడు రోజులుగా వెంట పడుతుంటే ఒక పక్క సర్వర్ మరోపక్క యాప్ అప్‌డేషన్ సమస్యతో ఆలస్యం అవు తోందని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం పంటల బీమాకు సంబంధించి ఆగస్టు 15 నాటికి ముగుస్తుండటంతో ఇక్రాప్ మాత్రం సెప్టెంబర్ నెలాఖరు వరకూ గడువు ఉంది. జిల్లాలో 3 లక్షల ఎకరాలు ఇ-క్రాప్ చేయాల్సి ఉండగా ప్రస్తుతం 10 శాతానికి ఇ-క్రాప్ జరుగుతోంది.



జగన్నాథపురంలో చేలగట్టు వద్ద రైతుల పడిగాపులు

ఒక్క తాడేపల్లిగూడెంలో 40 వేల ఎకరాలకు 25 వేల ఎకరాల్లో వరి, 15 వేల ఎకరం ఉద్యాన సాగు ఉందని 3,500 వరకూ ఇక్రాప్ పూర్తి చేశామని సిబ్బందికి అనుక్షణం అప్రమత్తం చేసి ఇ-క్రాప్ పూర్తిచేస్తున్నామని ఏవో నారాయణరావు తెలిపారు. ఈ-క్రాప్‌కు ఇన్సూరెన్స్‌కు సంబంధం ఉండదని స్పష్టం చేశారు.

పదోన్నతుల్లో పీఆర్ ఉపాధ్యాయులకు అన్యాయం

97శాతం ఉన్న పంచాయతీరాజ్ టీచర్లకు డీవైఈవో, ఎంఈవో-1 వంటి పోస్టుల్లో నియమించాలి

ఉపాధ్యాయ వర్గాల ఆందోళన

తణుకు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ రాజ్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయు లకు పదోన్నతుల్లో తీవ్ర అన్యాయం జరుగు తుంది. రాష్ట్రవ్యాప్తంగా 97 శాతంగా ఉన్న పీఆర్ ఉపాధ్యాయులను కాదని కేవలం 3 శాతం కూడా లేని ప్రభుత్వ ఉపాధ్యాయులను డీవైఈవో, ఎంఈవో-1 వంటి పోస్టులు కట్టబెడుతున్నారు. ప్రభుత్వం తీసుకొనే నిర్ణయం వల్ల వేలాది మంది పంచా యతీరాజ్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి పరీక్ష ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు అత్యధికంగా ఉన్నందున ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు చేయడంలో ఎలాంటి న్యాయ అడ్డంకులు లేవని చెబుతున్నారు. ఒకే విద్యార్హతలో, ఒకే శిక్షణలో ఒకే జీత భత్యాలతో ఒకే ప్రభుత్వం కింద రెండు విభాగాలుగా (ప్రభుత్వ, పంచాయతీ రాజ్) ఉపాధ్యాయులుగా పని చేస్తున్నప్పటికీ తమకు అన్యాయం జరుగుతోందని పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో పాఠశాలలు ఇవే

జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేసే పాఠశాలలు ఆరు మాత్రమే ఉన్నాయి. వాటిలో 81 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. అలాగే జిల్లా పరిషత్, మండల పరిషత్ (పంచాయతీరాజ్ యాజమాన్యాల) పాఠశాలలు 15,70 ఉన్నాయి. వాటిలో 41 వేల 300 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇంత వ్యత్యాసం ఉన్నప్పటికి ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే పదోన్నతలు లభిస్తున్నాయి. పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతందని వాపోతున్నారు.

సీనియర్‌లను పక్కన పెట్టి...

సీనియర్ ఉపాధ్యాయులను ఎంఈవో-2గా నియమించి సర్వీసులో ఎంతో జూనియర్‌లైన ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్‌లను ఎంఈవో-1గా నియమించడం వల్ల మెజారిటీ పీఆర్ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోంది. 97 శాతం ఉన్న పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు తరతరాల నుంచి ప్రధానోపాధ్యాయులుగానే పదవీ విరమణ చేస్తున్నారు. అనేక పోరాటాలు చేసిన పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ప్రభుత్వం నుంచి సానుకూల ఉత్తర్వులు పొందారు. అయినప్పటికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించి నిలుపుదల చేశారు. ఎంఇవో-1 ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇవ్వ వద్దని 2024లో కోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు చెబుతున్నారు. దీనికి సంబంధించి స్టేటస్ కో అమల్లో ఉంది. ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ఇరువురికీ ప్రస్తుతానికి ఇవ్వవద్దని ఉత్తర్వులు ఉన్నాయి. కానీ ప్రస్తుతం ఎంఈవతో, డీవైఈవో పదవులు ప్రభుత్వ ఉపాధ్యాయులకే కట్టబెడుతున్నారు. కోర్టు తీర్పు ప్రకారం స్టేటస్ కో అమలు చేయాలి. 97 శాతం ఉన్న పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులను కూడా ఎంఈవో-1, డీవైఈవో వంటి ఉన్నత ఉద్యోగాల్లో నియమించాలి.

అందరికీ సమానంగా పదోన్నతులు కల్పించాలి



ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు పంచాయితీ రాజ్ టీచర్లకు సమానంగా పదోన్నతులు కల్పించాలి. అధిక సంఖ్యలో ఉన్న ఉపాధ్యాయులను కాదని, అతి తక్కువ శాతం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదోన్నతలు కట్టపెడుతున్నారు. దీనివల్ల పీఆర్ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఉన్నతాధికారులు దృష్టి సారించాలి.

నేలపాటి వెంకట రమణ, హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు

ఎన్నో పోరాటాలతోనే సానుకూల ఉత్తర్వులు



పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ఎన్నో పోరాటాలు చేసి ప్రభుత్వం నుంచి సానుకూల ఉత్తర్వులు పొందాం. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్ళడం జరిగింది. ఉత్తర్వుల మేరకు పదోన్నతులు ఇవ్వకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులకు పోస్టులు ఇస్తున్నారు.

ఎం.ఎన్ శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి



విన్నకోట కుశ్వంత్ ప్రణవరాజా, జోగాడ శివ శరణ్ తేజ

సౌత్ జోన్ క్రికెట్‌లో పాలకొల్లు విద్యార్థుల ప్రతిభ

పాలకొల్లు అర్బన్, జూలై 31(ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లో జూలై 28, 29, 30, తేదీలలో జరిగిన సౌత్ జోన్ క్రికెట్ పోటీలలో ఆంధ్ర తరపున ఆడిన టీమ్‌లో పాలకొల్లుకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. స్థానిక విశ్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్ చదువుతున్న విన్నకోట కుశ్వంత్ ప్రణవ రాజా (బ్యాటింగ్), జోగాడ శివ శరణ్ తేజ (బౌలింగ్) విభాగాల్లో ప్రతిభ కనపరిచి సెంట్రల్ జోన్‌పై విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. మూడు రోజులపాటు జరిగిన పోటీల్లో టి-30, టి-20 వన్‌డే మ్యాచ్‌లు జరిగినట్టు విద్యార్థి కుశ్వంత్ ప్రణవ రాజా తండ్రి జనసేన పట్టణ ఉపాధ్యక్షుడు విన్నకోట గోపి తెలిపారు.



పోటీలను పరిశీలిస్తున్న వివిధ పాఠశాలల పీఈటీలు, కోచ్‌లు

సౌత్ ఇండియా స్థాయి క్రికెట్ పోటీలకు జట్టు ఎంపిక

దెందులూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు జట్టు ఎంపికైంది. మూడు రోజులుగా పెదవేగి మండలం లక్ష్మీపురంలోని జవహర్ నవోదయ అవరణలో జరిగిన ఎంపిక పోటీల్లో జవహర్ నవోదయ సౌత్ ఇండియా జట్టు క్రికెట్ జట్టు ఎంపిక చేసినట్టు జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ పరశురాయ్య అన్నారు.పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు నెలలో హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రంలో జరగనున్న సౌత్ ఇండియా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. జవహర్ నవోదయ పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్వా ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడి డొనాల్డ్ ట్రంప్ ఎఫెక్ట్ భారీగా పడింది. భారత్‌పై 25 శాతం సుంకాలు విధించడంతో ఆక్వా రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనుకానుంది. రొయ్యల ఉత్పత్తులపై ఇప్పటికే టారిఫ్‌తోపాటు, వివిధ రకాల పన్నులన్నీ కలిపి 15 శాతం చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఇది 25 శాతానికి పెరగడంతో ఆ మేరకు అంటే లక్షకు 25 వేల రూపాయలు పన్నులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్‌డీఏ) ఏంటీబయోటిక్ ఆరోగ్య ప్రమాణాలను కఠినతరం చేసింది. దీనివల్ల మందులు ఎక్కువ వాడిన రొయ్యలను తిరస్కరించే ప్రమాదం వుంది. వీటిపై రైతులు, ట్రేడర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

25 శాతం టారిఫ్‌తో ఆక్వా రైతుపై ఎఫెక్ట్

రొయ్యకు ట్రంప్ గండం





అమెరికాకు ఆక్వా ఎగుమతుల్లో గోదావరి జిల్లాలే టాప్

- పన్నుల రూపేనా ఇప్పటికే 15 శాతం చెల్లింపులు
- తగ్గుముఖం పట్టిన రొయ్య ధరలు

(భీమవరం/ఆకివీడు రూరల్-ఆంధ్రజ్యోతి):

ఆక్వా రంగానికి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు ఆయువుపట్టు. దేశ వ్యాప్తంగా విదేశాలకు ఎగుమతి అయ్యే రొయ్యల్లో మన రెండు జిల్లాల నుంచే సుమారు 60 శాతం ఉత్పత్తి చేస్తున్నారు. వీటి ద్వారా విదేశీ మారకద్రవ్యం రాబట్టడంలో ఈ జిల్లాలు కీలకంగా ఉన్నాయి. అందులో ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ప్రత్యేక స్థానం ఉంది. భీమవరం కేంద్రంగా ప్రఖ్యాతి పొందిన రొయ్యల ప్రోసెసింగ్ యూనిట్‌లు ఉన్నాయి.

ఒడిదుడుకుల్లో ధరలు

ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్ రొయ్య ఉత్పత్తుల ధరలపై పడింది. కొన్ని రోజుల క్రితం 100 కౌంట్ రొయ్యల ధర రూ.260కు కొనుగోలు చేశారు. గురువారం కిలోకు రూ.40 తగ్గిపోయింది. అమెరికాకు 30 నుంచి 40 కౌంట్ రొయ్యలు అత్యధికంగా ఎగుమతి అవుతుంటాయి. ధరలు అధికం. టారిఫ్ పెంపుదలతో కిలోకు రూ.40 వంతున ధరలు తగ్గించేశారు. జిల్లాలో గురువారం 30 కౌంట్ ధర రూ.470లకు కొనుగోలు చేశారు. టారిఫ్‌కంటే ముందు రూ.510లకు రైతుల వద్ద సేకరించేవారు. నాణ్యమైన ఉత్పత్తులనే అమెరికా దిగుమతి చేసుకుంటోంది. టారిఫ్ పెంపు ప్రకటనతో ధరలు తగ్గిపోనున్నాయి. జిల్లా నుంచి అమెరికాకు రొయ్య ఎగుమతి చేయాలంటే 40 రోజుల వ్యవధి పడుతుంది. ఫలితంగా వ్యాపారులు ఇప్పటి నుంచే ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. వాస్తవానికి ఇటీవల కాలంలో రొయ్యకు పాత రోజులు వచ్చాయని అంతా ఆశించారు. ధరల విషయంలో పెరుగుదల కనిపించింది. ఎటువంటి వ్యాధి లేకుండా కౌంట్ వచ్చిన రైతులకు లాభసాటి అయ్యింది. తాజా ప్రకటనతో రొయ్య సాగు కుదుటపడడానికి కొంతసమయం పడుతుందని ఎగుమతిదారులు భా విస్తున్నారు. అమెరికాలోను రొయ్యల ధరలు పెరగనున్నాయి. కాబట్టి కొంత వెసులుబాటు ఉంటుందంటూ ఎగుమతిదారులు ఆశిస్తున్నారు.

కేంద్రం ప్రోత్సాహకాలు ఇవ్వాలి

దేశీయంగా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పిస్తే కొంత మేర గట్టెక్కే అవకాశం ఉంటుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రంగాన్ని పరిశ్రమగా గుర్తించింది. మేత ధరలు తగ్గించింది. రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తోంది. ఆక్వా జోన్‌ను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటోంది. అదే జరిగితే మరింత మంది రైతులకు విద్యుత్ రాయితీ లభిస్తుంది. ఇదే సమయంలో కేంద్రం కూడా రాయితీలు కల్పిస్తే అమెరికా విధించిన టారిఫ్ నుంచి గట్టెక్కే అవకాశం ఉందని అటు వ్యాపారులు, ఇటు రైతులు ఆశిస్తున్నారు. ఒక్కో ప్రాసెసింగ్ యూనిట్‌లో 2000 నుంచి 3000 మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారు. అమెరికా తాజా టారిఫ్‌తో కొంత మేర ఆక్వా పరిశ్రమ ఒడిదుడుకులకు లోను కానుంది. చైనాకు ఎగుమతులు పెంచే అవకాశం ఉంటుంది. అదే జరిగితే చైనా కూడా బేరసారాలకు దిగే అవకాశాలు ఉన్నాయి. మొత్తంగా రొయ్య ధరలు తగ్గుముఖం పడతాయి. రైతులకు గిట్టుబాటు కానట్టయితే సాగు విరమించుకుంటారు. అదే జరిగితే ప్రాసెసింగ్ యూనిట్‌లపై ప్రభావం పడుతుంది.

95 శాతం సాగు రొయ్యలే వినియోగం

- దేశవ్యాప్తంగా ఏటా 10-11 లక్షల టన్నుల రొయ్యలు ఉత్పత్తి అవుతున్నాయి. అందులో ఉభయ గోదావరి జిల్లాల్లోనే ఆరు లక్షల టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు. అంటే సుమారు 60 శాతం ఉత్పత్తులు ఈ రెండు జిల్లాల నుంచే వెళుతున్నాయి.
- ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా సాగు చేసిన రొయ్యలనే 95 శాతం మంది వినియోగిస్తున్నారు. సముద్రం నుంచి ఉత్పత్తి అయ్యే రొయ్యల వినియోగం కేవలం ఐదు శాతం మాత్రమే ఉంది.
- పశ్చిమ గోదావరి జిల్లాలోనే మూడు లక్షల టన్నుల రొయ్యల ఉత్పత్తి జరుగుతోంది. అందులో అమెరికాకు 70 శాతం, చైనాకు 30 శాతం ఎగుమతి అవుతున్నాయి.

దేశీయ మార్కెట్‌ను ప్రోత్సహించాలి



రైతు ఉత్పత్తుల ధరలు ఇతర దేశాలు శాసించే విధంగా కాకుండా దేశీయ మార్కెట్‌ను ప్రోత్సహించాలి. ప్రోటీన్‌లు అధికంగా ఉండే రొయ్యల ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి దేశంలోని ప్రజలు తీసుకునే విధంగా చైతన్యం తీసుకురావాలి. కోడి గుడ్ల కోసం ఏర్పాటు చేసిన నెక్ మాదిరి ఆక్వా బోర్డును ఏర్పాటు చేసి దేశంలోని ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలి.

- జీకేఎఫ్ సుబ్బరాజు, ప్రాన్ ఫార్మర్ వెల్ఫేర్ ఫెడరేషన్ కార్యదర్శి, పశ్చిమ గోదావరి జిల్లా

విద్యుత్ సబ్సిడీని అందించాలి



ప్రస్తుతం 54 వేల కనెక్షన్లకు విద్యుత్ సబ్సిడీ అందజేస్తున్నారు, మిగిలిన 19వేల కనెక్షన్లకు ఇవ్వాలి. రాయితీలపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను అందించాలి. నాణ్యమైన సీడ్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. హేచరీలపై నిఘా వేసి నాణ్య తను పరీక్షించాలి. ప్రభుత్వమే మార్కెట్ కమి టీల ద్వారా కోల్డ్ స్టోరేజీలు నిర్మించి రిటైల్ మార్కెట్‌లు ఏర్పాటు చేయాలి.

- పిల్లా బాబులు, ఆక్వా రైతు మాదివాడ

ట్రంప్ ఫియర్

- స్టాక్ మార్కెట్ కుదేలు
- మదుపుదారుల్లో ఆందోళన

నరసాపురం : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫియర్ స్టాక్ మార్కెట్‌ను వీడడం లేదు. రెండు, మూడు నెలలుగా ట్రంప్ ఏదో ఒక ప్రకటన చేయడం ఆ ప్రభావం మార్కెట్‌పై పడుతుండడంతో ఇండెక్స్ సూచీలు నేలకొరుగుతున్నాయి. గురువారం మార్కెట్‌పైన దీని ప్రభావం పడింది. అధికారికంగా భారత్ ఎగుమతి చేసే వస్తువులపై 25 శాతం పన్ను వేస్తానని చెప్పడంతో మార్కెట్‌లు ఆరంభంలోనే కుప్పకూలాయి. తర్వాత కొద్దిగా రికవరీ అయినా.. చివరి వరకు నిలబడలేదు. మరోవైపు సుంకాలతోపాటు రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటే భారీ జరిమానా తప్పదని భారత్‌ను హెచ్చరించడం మార్కెట్‌పై పడింది. రానున్న రోజుల్లో సూచీలు ఏ విధంగా ఉంటాయోనన్న భయం జిల్లా మదుపుదారుల్లో నెలకొంది. రెండునెలల నుంచి వరుస పతనాలతో మదుపుదారులు భారీగా నష్టపోయారు. గత ఏడాది వరకు మార్కెట్ లాభదాయకంగా ఉండడంతో చాలా మంది మదుపుదారులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతూ వచ్చారు. ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటికీ నుంచి మార్కెట్‌లో తీవ్ర ఒడిదుడుకుల్ని ఎదుర్కొం టుంది. జిల్లాలో నరసాపురం, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పెనుగొండ, మార్టేరు, ఆకివీడు, పాలకొల్లు వంటి ప్రాంతాల్లో చాలా మంది మదుపుదారులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతూ వస్తున్నారు. మార్కెట్ పతనంతో వీరి ఆశలన్నీ అడియాసలయ్యాయి. ఇప్పటికే నష్టాలను మూటగట్టుకున్న చాలా మంది అయినకాడికి అమ్ముకుని మార్కెట్ నుంచి బయటకు వచ్చేస్తున్నారు.

ట్రంపు వల్లే.. మార్కెట్‌లో ఒడిదుడుకులు



భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంది. నాలుగేళ్ల నుంచి మార్కెట్‌లో పెట్టిన పెట్టుబడులకు భారీ లాభాలు వచ్చాయి. ట్రంపు అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితులు మారాయి. కొత్తగా దిగుమతులపై భారీగా సుంకాలు విధింపు, భారతీయులకు అమెరికాలో ఉద్యోగాలు ఇవ్వద్దని తదితర పరిణామాలు మార్కెట్‌పై పడుతున్నాయి. ఈ కారణంగా మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతోంది. మదుపుదారుల నష్టాలకు ఇదే కారణం.

- రవికుమార్, స్టాక్ మార్కెట్ బ్రోకర్, నరసాపురం

జాతీయ రహదారులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోండి

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి వర్మ



గడ్కరీతో మాట్లాడుతున్న కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతి, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర రవాణా శాఖా మంత్రి గడ్కరీతో మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ గురువారం న్యూఢిల్లీలో చర్చించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులు వేగంగా పూర్త య్యేలా చూడాలని మంత్రి శ్రీనివాస వర్మ, గడ్కరీని కోరారు. నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రెండు అత్యంత కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణ ఆవశ్యకతను నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లారు. దిగమర్రు- ఆకివీడు రహదారి ఎన్‌హెచ్ -165, ఎన్‌హెచ్- 216లో భాగంగా నరసాపురం బైపాస్ రహదారి (కత్తిపూడి-ఒంగోలు) ప్రాధాన్యతను వివరించారు. వీటి నిర్మాణం పూర్తి అయితే భీమవరం పట్టణ ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు నరసా పురం పట్టణంలో వాహనాల రద్దీ తగ్గి సురక్షితమైన ప్రయాణానికి మార్గం ఏర్పడుతుందని వివరించారు. కొంతకాలంగా నిలిచిపోయిన నరసా పురం బైపాస్ పనులను తక్షణమే పునఃప్రారంభించాలని గడ్కరీకి తెలియ జేశారు. జాతీయ రహదారుల నిర్మాణం జాప్యం స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోందని, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు స్థానిక ప్రజల రవాణా అవసరాలను తీర్చడమే కాకుండ, డెల్టా ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహద పడతాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని గడ్కరీ హామీ ఇచ్చినట్లు శ్రీనివాస వర్మ తెలిపారు.

రేపు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ఏలూరుసిటీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆగస్టు 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి ఏలూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని జిల్లా పరిషత్ సిఈఓ ఎం శ్రీహరి తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షత వహిస్తారని వివరించారు.

ముగ్గురు వైద్యులపై విచారణకు ప్రభుత్వం ఆదేశం

ఏలూరు క్రైం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఏలూరులో ఉన్న ప్రభుత్వాసుపత్రిలో గతంలో పనిచేసిన ముగ్గురు వైద్యులపై శాఖాపరమైన విచారణ జరపాలని ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్య విధాన పరిషత్ ఆధీనంలో ఏలూరు జిల్లా ప్రభుత్వాసుపత్రి ఉన్న సమయంలో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పనిచేసిన ఈఎన్‌టీ విభాగం వైద్యుడు డాక్టర్ స్వర్ణ శ్రీనివాస్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, మానసిక వైద్య చికిత్స విభాగంలో పనిచేసిన డాక్టర్ తవ్వా రామ్మోహనరావులు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లలో అవతవకలు ఉన్నట్లుగా ప్రభుత్వం ఏసీబీ అధికారులతో జరిపిన విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో వారిపైన శాఖాపరమైన విచార జరపాలని గురు వారం ఆదేశించింది. డాక్టర్ స్వర్ణ శ్రీనివాస్ స్వచ్ఛంద పదవీ విరమణ చేయగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్నారు. డాక్టర్ తవ్వా రామ్మోహనరావు పదవీ విరమణ చేశారు.

రైలు ఢీకొని బీటెక్ విద్యార్థిని మృతి



ఏలూరుక్రైం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): గేటు వద్ద పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో ఒక విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది. దెందులూరు మండలం సీతం పేట గ్రామానికి చెందిన గాజులపాటి పూజిత(20) బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గురువారం రాత్రి సీతంపేట గ్రామంలో ఉన్న రైల్వే గేటును దాటి వెళ తుండగా ప్రమాదవశాత్తు రైల్ ఢీకొట్టింది. సమాచారం అందుకున్న ఏలూరు రైల్వే ఎస్.ఐ. శివన్నారాయణ తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లిపరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని శుక్రవారం ఉదయం ఘటనా స్థలం నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

నూజివీడులో జోరుగా జూదాలు

అధికార పార్టీ చోటా నాయకులే నిర్వాహకులు !.. పరస్పర సహకారంతో పోలీసు యంత్రాంగం

నూజివీడు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నూజివీడు నియోజకవర్గంలో పది రోజుల నుంచి జోరుగా జూదాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలో మండలాల వారీగా జూదాలు నిర్వహణ పంచుకున్నట్లుగా కనిపిస్తోంది. ముసునూరు, చాట్రాయి మండలాల్లో కోడి పందేలు, ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లోని పలు గ్రామాల్లో పేకాట జోరుగా సాగుతున్నాయి. ఈ పోటీలకు నూజివీడు నియోజకవర్గంతో పాటు ఏలూరు, గుడివాడ, చింతలపూడి, గన్నవరం, మచిలీపట్నం, అవనిగడ్డ ప్రాంతాల నుంచి జూదరులు పెద్ద సంఖ్యలోనే హాజరవుతున్నట్టు సమాచారం. ఈ జూదాల నిర్వాహకులు అందరూ స్థానిక అధికార పార్టీకి చెందిన చోటామోటా నాయకులు కావడం విశేషం. ఈ పోటీలను నిర్వాహకులు రోజుకు ఒక గ్రామంలో పామాయిల్, మామిడి తోటల్లో రహస్యంగా నిర్వహిస్తూ ప్రజల జేబులను కొల్లగొడుతున్నారు. ఈ జూదాల నిర్వాహకులు అందరూ నియోజకవర్గ శాసనసభ్యుడు మంత్రి కె.పార్థసారధి ఇలాకాలోని వారు కావడంతో పోలీసులు పూర్తి సహకారంతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి పాటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గురువారం కూటమి ప్రభుత్వంలోని మిత్రపక్షమైన స్థానిక జనసైనికుడు ఒకరు సోషల్ మీడియాలో నూజివీడు నియోజకవర్గంలో జరుగుతున్న ఈ జూదాలను అరికట్టాలని పోలీసులకు చేసిన విజ్ఞప్తి నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. ఐదు రోజుల నుంచి పలు జిల్లాల పర్యటనలో ఉన్న మంత్రి సారధి శుక్రవారం నూజివీడు రానున్నట్లు సమాచారం. ఈ జూదాల నిర్వహణపై ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

పోలీసుల సూచనలు పాటిస్తే సమస్యలుండవ్



ఏఎస్పీ ముందు నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ఏలూరు క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేసే వారికి చెక్ పెట్టాలంటే పోలీసుల సూచనలు పాటించాలని ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు అన్నారు. జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు ఏలూరు సమీపంలోని వట్లూ రులో ఉన్న సీఆర్‌ఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థు లకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో త్రి టౌన్ సీఐ కోటేశ్వరరావు, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం.సుబ్బారావులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎస్పీ మాట్లాడుతూ యువత సైబర్ నేరాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారం బహిరంగపర్చడం వల్ల ఎన్నో ప్రమాదాలు ఉన్నాయన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులు 112కి, సైబర్ నేరానికి 1930కు సమాచారం అందించాలన్నారు. క్రిటీమ్ ఆధ్వర్యంలో అవగాహన నాటికలను వివరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం చర్యలు : ఎంపీ

ఏలూరుటూటౌన్, జూలై31(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కేంద్రం చర్యలు తీసుకుంటోందని ఎంపీ మహేశ్‌కుమార్ అన్నారు. పార్లమెంట్‌లో మహేశ్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర మంత్రి నితిన్‌గట్కారి సమాధానం ఇచ్చారు. గన్నవరం నుంచి నల్లజర్ల వరకు హైవేపై ప్రమాదాల నివరణకు సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, భద్రత వంటి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు మంత్రి తెలిపారు. ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారని ఎంపీ తెలిపారు.

హాస్టల్లో మద్యం, సిగరెట్లు

- చెడు మార్గంలో వెళ్తున్న విద్యార్థులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- విద్యార్థి సంఘాల ఆందోళన



హాస్టల్ ఆవరణలో ఉన్న ఖైనీ, మద్యం, డ్రింక్ ఖాళీ సీసాలు

ఏలూరు రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): వసతి గృహాల పరిస్థితి అధ్వానంగా తయారైంది. హాస్టల్లో ఉండే కళాశాల విద్యార్థులు మద్యం సీసాలు, సిగరెట్లు తాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. విద్యార్థులు ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. మద్యం, సిగరెట్లు, గుట్కా ప్యాకెట్లు నములుతూ హాస్టల్ ప్రాంగణంలోనే వాటిని పడేసిన ప్రత్యక్ష ఘటన వెలుగులోకి వచ్చింది. హాస్టల్ సిబ్బంది నిర్వాకం, అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు చెడు అలవాట్లకు పాల్పడుతున్నారని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.

అధికారుల్లో ఉదాసీనత?

హాస్టల్లో అధికారుల తీరుతోనే ఈ పరిస్థితి. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత వారం ఏలూరు జిల్లాలో అన్ని హాస్టల్లో సర్వే చేస్తున్నారు. సర్వేలో భాగంగా ఏలూరు సాంఘిక సంక్షేమ కళాశాల సర్వేలో విస్తుపోయే ఘటనలు వెలుగు చూశాయి. బుధవారం రాత్రి ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్లో సర్వే చేయగా సిగరెట్లు, మద్యం సేవించేవారు ఎక్కువశాతం ఉన్నట్టు గుర్తించారు. హాస్టల్ డాబా పైన రాత్రి 10 నుంచి 12 గంటల మధ్యలో హాస్టల్ విద్యార్థులు బయట వ్యక్తుతో కలిసి మద్యం తాగుతున్నట్టు గుర్తించారు. వార్డెన్ వారించినా వినడం లేదని మిగతా విద్యార్థులు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు హాస్టల్ వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది అడ్మిషన్ 50 శాతానికి మించిపడిపోయింది. 20 మంది ఉండాల్సిన ఒక గదిలో ఆరుగురు నుంచి పదిమందికి పడిపోయారు. ఉన్నతంగా ఉండాల్సిన విద్యార్థులు ఇలా చెడు వ్యసనాలకు అలవాటు పడటం హాస్టల్ అధికారుల ఉదాసీనతే కారణమని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటువంటి ఘటనలు కట్టడి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె లేనిన్ డిమాండ్ చేశారు.

మద్యం కేసులో మరొకరి అరెస్టు

భీమవరం క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): యానాం, గోవా నుంచి అక్రమంగా మద్యం తీసుకొచ్చి విక్రయిస్తున్న కేసులో మరొకరిని అరెస్ట్ చేసినట్టు భీమవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ బలరామరాజు గురువారం తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేయగా యానానికి చెందిన కుచ్చనపల్లి వీర బాబును గురువారం అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఈ కేసులో మరికొంత మందిని అరెస్ట్ చేయాల్సి ఉందని సీఐ బలరామరాజు తెలిపారు. ఈ దాడిలో ఎస్‌ఐలు ఉమామహేశ్వర రావు, సునీల్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పాలకొల్లు టౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యాడు. నరసాపురానికి చెందిన తేన్నేరు ప్రసాద్(38)సుజికీ షోరూంలో పనిచేస్తున్నాడు. బండి డెలివరీ నిమిత్తం మార్టేరు వెళ్తుండగా నరసాపురం రోడ్డు అయ్యప్పస్వామి గుడి సమీపంలో లారీని ఓవర్‌టేక్ చేయబోయి వెనుక చక్రం కింద పడిపోవడంతో అక్కడికక్కడే మరణించాడు. దీనిపై పట్టణ ఎస్ఐ పృథ్వీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని పోలీసులు తెలిపారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

భీమవరం క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆకివీడు- ఉండి రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని సుమారు 55 సంవత్సరాలు గల వ్యక్తి రైలు నుంచి జారిపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భీమవరం జీఆర్‌పీ రైల్వే ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఉదయం ఆకివీడు- ఉండి రైల్వే స్టేషన్ల మధ్య ఒక వ్యక్తి జారిపడ్డాడంటూ సమాచారం రాగా అతడిని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తీసుకెళ్లారని తెలిపారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఏలూరు జిల్లా ఆసుపత్రికి పంపగా, అక్కడ ఆ వ్యక్తి మృతి చెందినట్టు జిల్లా ఆస్పత్రి వైద్యులు సమాచారం ఇవ్వడంతో అక్కడకు వెళ్ళి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఈ వ్యక్తికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే 9908448729 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

లారీ నుంచి జారి పడి మరొకరు..

పేపరు లోడు పనికి వెళ్లి అక్కడ లారీ పై నుంచి జారి పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భీమవరం రూరల్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరెడ్డి గురువారం తెలిపారు. ఏలూరు జిల్లా రామవరం గ్రామానికి చెందిన నత్తా దానియేలు(48) గత నెల 22న చేపల ప్యాకింగ్ పని నిమిత్తం లారీపై భీమవరం మండలం గూట్లపాడు వెళ్లాడు. అక్కడ లోడు ముగిసిన అనంతరం లారీ ఎక్కుతుండగా జారి కింద పడ్డాడు. తీవ్ర గాయాలైన అతనిని విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఆసుపత్రి సమాచారంతో భీమవరం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



వాహనాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

యడవల్లిలో నకిలీ ఎరువులు స్వాధీనం

ఏలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): వర్షాలు వెనకడుగు వేయడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులపై నకిలీల బెడద ఎక్కువైంది. సాగు భారమవుతున్నా ఎరువులు కొనేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. రైతుల అవసరాలను ఆసరా చేసుకుని కొందరు వ్యాపారులు అక్రమాలకు తెగపడుతున్నారు. కల్తీ ఎరువులను రైతులకు అంటగడుతూ నట్టేట ముంచుతున్నారు. ఈ సందర్భంగా మండలంలోని యడవల్లిలో ఎటువంటి అనుమతులు లేని నాసిరకం ఎరువుల బస్తాలను వాహనంలో తరలిస్తున్నారనే సమాచారం అందడంతో జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడీ సుబ్బారావు, సిబ్బంది నిఘా వేసి గురువారం తెల్లవారు జామున ఎరువుల బస్తాలతో వస్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రూ.రెండు లక్షల విలువైన 140 బస్తాలలో ఉన్న ఏడు టన్నుల నాసిరకం ఎరువుల బస్తాలను గుర్తించి వాహనాన్ని అందులోని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో 80 బస్తాలలో - డీఏపీ, 20 బస్తాలలో-1026, 20 బస్తాలలో -1435, 20 బస్తాలలో 20-20 ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వాహనాన్ని, ఎరువులను స్వాధీనం చేసుకుని నిందితులపై 6ఏ కేసు నమోదు చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా తెలిపారు. నకిలీ విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు విక్రయించి రైతులను మోసం చేసే డీలర్లు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో లింగపాలెం, చింతలపూడి మండలాల వ్యవసాయాధికారులు వి.ప్రదీప్ కుమార్, కె.మురళీకృష్ణ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఏలూరు క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మద్యం తాగవద్దని కుమారుడు మందలించడంతో తండ్రి మనస్థాపానికి గురై పురుగుల మందు తాగడంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. జాలిపూడి గ్రామానికి చెందిన కంచెర్ల తంబి(40) చేపల చెరువుపై పనిచేస్తూ జీవిస్తున్నాడు. గత నెల 29న అతిగా మద్యం తాగి రావడంతో కొడుకు మందలించాడు. మనస్థాపానికి గురై పురుగుమందు తాగాడు. చికిత్స పొదుతూ మృతి చెందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పోడూరు,జూలై 31(ఆంధ్రజ్యోతి): పాలకొల్లు - మార్టేరు రోడ్డులో జగన్నాథపురం స్మశాన వాటిక సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. పెనుమంట్ర మండలం నెగ్గిపూడికి చెందిన ఉనికెల త్రిమూర్తులు(35) యలమంచిలి మండలం కాజ వెళ్లి స్వగ్రామం నెగ్గిపూడి వస్తుండగా ఐసర్ వాహనం ఢీకొట్టింది. దీంతో త్రిమూర్తులు అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లి సుబ్బలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి కేసు నమోదు చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

భీమవరం క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఒక వ్యక్తి ఉరి వేసుకుని చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భీమవరం రూరల్ హెడ్ కానిస్టేబుల్ వెంకటరెడ్డి తెలిపారు. భీమవరం మండలం గూట్లపాడుకు చెందిన మోకా దానుబాబు(50) గత నెల 17న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేయడంతో బంధువులు విజయవాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందగా వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని యువకుడి మృతి

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అడ్డువచ్చిన కుక్కను తప్పించబోయి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన నవాబుపాలెంలో గురువారం చోటు చేసుకుంది. జగన్నాథపురానికి చెందిన దండే శ్రీను(21) తాడేపల్లిగూడెం నుంచి జగన్నాథపురం మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా కుక్కను తప్పించే క్రమంలో ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడగా 108 వాహనంలో గూడెం ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్.ఐ. ప్రసాద్ తెలిపారు.

ఆటోను బలంగా ఢీకొట్టిన ఐషర్ వ్యాను

- అక్కడికక్కడే యువకుడు మృతి
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు



ఆటో వద్ద మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఏలూరు క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): చెరువులో రొయ్యలు పట్టడానికి కూలీలతో ఆటోలో వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఐషర్ వ్యాన్ ఢీట్టడంతో ఒక కూలీ అక్కడికక్కడే మృతి చెందగా మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరం మండలం కోరిమల్లు గ్రామానికి చెందిన కొంతమంది కూలీలు మండవల్లి మండలంలో చెరువులో రొయ్యలు పట్టడానికి ఆటోలో గురువారం వేకువ జామున బయలుదేరి వెళ్తున్నారు. మార్గ మధ్యలో ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రువద్ద రోడ్డుపైన కంకర రాళ్లు పోసి ఉండడంతో వాటిని ఆటో డ్రైవర్ తప్పించే క్రమంలో కైకలూరు వైపు వస్తున్న ఐషర్ వ్యాను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒడిషాకు చెందిన సంజీవ్ కుమార్(19) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఉన్న కోరిమల్లుకు చెందిన ఆకుల హరీశ్(23), నాగిడి రాంబాబు, పంపన సురేష్, టేకు రాంబాబు, బసంతి లక్ష్మణ్, సురాజ్ కుమార్‌లు తీవ్రంగా గాయపడగా ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ప్రమాదానికి కారణమైన ఐషర్ వ్యాను డ్రైవర్‌పై, గ్రావెల్‌ను రోడ్డుపై పోసిన ముంగర శేఖర్‌పై కేసు నమోదు చేశారు.

దివ్యాంగ విద్యార్థినికి వీల్‌చైర్ అందజేత

జంగారెడ్డిగూడెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసపురం హైస్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న మోటూరి హర్షిత అనే దివ్యాంగ విద్యార్థినికి తెలుగు ఉపాధ్యాయుడు బిరుదుగడ్డ నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో గురువారం వీల్ చైర్ అందజేశారు. తల్లిదండ్రులు లేని విద్యార్థిని హర్షిత తన అమ్మమ్మ, తాతయ్య దగ్గర ఉంటోంది. పేదరికంలో ఉన్న విద్యార్థిని అవసరాన్ని గుర్తించి వీల్‌చైర్ అందజేసిన ఉపాధ్యాయుడు నాగేశ్వరరావును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇరపా గంగాదేవి, సహోపాధ్యాయులు అభినందించారు.

తల్లిపాల వారోత్సవాలపై స్పష్టత కరువు

ఏలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి):తల్లిపాల ప్రాముఖ్యతను వివరించే తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఏటా ఆగస్టు ఒకటి నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. గురువారం పొద్దుపోయే వరకు ఈ వారోత్సవాల నిర్వహణపై ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఐసీడీఎస్ అధికారులు మిన్నకుండిపోయారు. కేవలం అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు ఉంటాయని ఐసీడీఎస్ పీడీ పి.శారద తెలిపారు.

టీచర్ల ఏకీకృత సర్వీసు రూల్స్‌కు చట్టం చేయాలి

ఏలూరు అర్బన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనకు సీఎం జోక్యం చేసుకుని కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంటులో చట్టం చేయించాలని ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర నాయకుడు జి.కృష్ణ డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ లేకపోవడంతో జడ్పీ, మున్సిపల్ టీచర్లు, హెచ్‌ఎంలకు మండల విద్యాధికారులు (ఎంఈవో)గా పదోన్నతి పొందేందుకు అవకాశం లేకుండా పోతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లా సెలక్షన్ కమిటీ (డీఎస్సీ)ద్వారా ఎంపికైన టీచర్లు, హెచ్‌ఎంలను కాదని, ఏపీపీఎస్సీ ద్వారా నియమితులైనవారినే ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తించడం సరికాదన్నారు. గతంలో కొందరు పంచాయితీరాజ్ టీచర్లు అప్పటి పరిస్థితులను బట్టి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో చేరారని, ఇప్పుడు వారిని కూడా గవర్నమెంట్ మేనేజ్‌మెంట్‌లో చేర్చి ఎంఈవో, డీవైఈవో బాధ్యతలు అప్పగిస్తామని ఉన్నతాధికారులు నిర్ణయించడం అభ్యంతరకరమన్నారు. వాస్తవ పరిస్థితులను విస్మరించి అధికారులు తీసుకునే నిర్ణయాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు.

4 నుంచి నంద్యాలలో విద్య వైజ్ఞానిక తరగతులు

బుట్టాయగూడెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆగస్టు 4, 5, 6 తేదీల్లో నంద్యాలలో జరిగే పీడీఎస్‌యూ విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు బన్నె వినోద్ పిలుపునిచ్చారు. శిక్షణ తరగతుల పోస్టర్లను గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. వినోద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని ఏడాది కాలంగా నిర్వీర్యం చేస్తుందన్నారు. 9 రకాల బడులను తీసుకువచ్చి విద్యావ్యవస్థను గందరగోళంగా మార్చిందన్నారు. విద్యార్థులను చైతన్య వంతులను చేయడానికి నంద్యాలలో ఈ విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహిస్తోందని, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దానియేలు, కార్తీక్, రాజారెడ్డి, గణేష్, మనోజ్, రామ్‌చరణ్, రాజారెడ్డి, అనిల్, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

20న శ్రీకాకుళంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ఏలూరు రూరల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలో ఈ నెల 20న భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ హక్కుల సాధన తదితర సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించేందుకు రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో హేలాపురి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏపీ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం గురువారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు లింగమల్లు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. శ్రీకాకుళంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకట్రావు, అసోసియేషన్ నాయకులు, బత్తిన శ్రీనివాసరావు, అనుపోజు ఉమ విజయసాయి, షైచర్ల శంకర్‌రావు, పిట్టా తరున్‌సాయికుమార్, తీడ సాయి కుమార్, సిరిగిరి సత్యనారాయణ, కాకర్ల సహదేవుడు, నెమల కృష్ణా, వి.జనార్దన్, గుడివాడ లీలా ప్రసాద్, సి.హెచ్.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

చలో ఏలూరును జయప్రదం చేయండి

టి.నర్సాపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈ నెల 2న నిర్వహించనున్న ఛలో ఏలూరు ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో నాయకులు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న పేరుకుపోయి ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఫ్యాప్టో నాయకులు లక్ష్మణరావు, వాకాడ గణేశ్, కొనకళ్ల కృష్ణారావు, వేల్పుల రవికుమార్, జరబల శివకుమార్‌స్వామి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌ఐ


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ

ఏలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ధర్మాజీగూడెం ఎస్‌ఐ కె.వెంకన్న తెలిపారు. మండలంలోని ధర్మాజీగూడెంలో శ్రీవిద్యా హైస్కూల్లో ప్రిన్సిపాల్ చలసాని రత్నాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ధర్మాజీగూడెం ఎస్‌ఐ వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్‌నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం విద్యార్థినులకు గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్‌లపై అవగాహన కల్పించారు.

ఉత్సాహంగా పల్లెపల్లెకు ఎమ్మెల్యే పత్సమట్ల

ఉంగుటూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ధర్మరాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని తల్లాపురం, అప్పారావుపేట, నారాయణపురం, గోపీనాథపట్నం, కైకరం, అక్కుపల్లి గోకవరం, తిమ్మయ్యపాలెం గ్రామాల్లో పల్లెపల్లెకు పత్సమట్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు గ్రామాల్లోని తాగునీరు, డ్రెయిన్లు, రోడ్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తల్లాపురంలో సర్పంచ్ పసుపులేటి నరశింహరావు, నారాయణపురంలో సర్పంచ్ దిడ్ల అలకనంద, కైకరంలో నలగాల గోపి, అక్కుపల్లి గోకవరంలో సర్పంచ్ మిద్దే సత్యవతి, తిమ్మయ్యపాలెంలో సర్పంచ్ సింహాద్రి శ్రీదేవి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శరణాల మాలతీరాణి, మార్కెట్ కమిటీ చైర్మన్, భర్త సూరత్తుల అయ్యప్ప, చేబ్రోలు సొసైటీ చైర్మన్ కడియాల రవి శంకర్ పాల్గొన్నారు.

ముగిసిన డెంగీ వ్యతిరేక మాసోత్సవం

ఏలూరు అర్బన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): డెంగీ జ్వరాల పట్ల వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోతేవారితోట అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మానస సూచించారు. గురువారం నిర్వహించిన జాతీయ డెంగీ వ్యతిరేక మాసోత్సవ ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సాయంత్రం వేళల్లో కిటికీలు మూసివేయాలని, దోమతెరలు వినియోగించాలని కోరారు. అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సుఖీభవ.. సిద్ధం

(5వ పేజీ తరువాయి)

రైతులకు కేంద్రం అందించే రూ.2 వేలు, రాష్ట్రవాటా మరో రూ.5 వేలు కలిపి ఒక్కొక్కరి ఏడు వేల చొప్పున రూ.111 కోట్ల 52 లక్షల 61 వేలు వారి ఖాతాలో జమ చేయబోతున్నారు. 84 మంది రైతులు ఇప్పటికి ఈకేవైసీకి దూరంగానే ఉన్నారు.

పెట్టుబడి సాయం అందుకోండి : మంత్రి కొలుసు

అర్హులైన రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్రం అందించే రూ.2వేలుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం మరో ఐదు వేలు జోడించి ఏడువేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులను సమన్వయ పరచి ఒక పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహిస్తాం. దీనికి అందరూ సహకరించాలి.

పీడీఎస్ బియ్యంపై విజిలెన్స్!

(5వ పేజీ తరువాయి)

కొందరు డీలర్లు, హాకర్లు కొంటున్నారు. వీటిని మాఫియా కిలో రూ.18కు కొనుగోలు చేస్తోంది. ఈ ముఠా కొందరు మిల్లర్లు, ఎగుమతిదారులు, ఇతర వ్యక్తులకు రూ.26 చొపున విక్రయి స్తోంది. ప్రస్తుతం కాకినాడ పోర్టులో పచ్చిబియ్యం ఎగుమతులు మందగిం చడంతో ఇతర పోర్టులకు తరలిస్తున్నారు.

రూట్ మార్చేశారు : కాకినాడ పోర్టుకు నిల్వలు మందగించడంతో రేషన్ బియ్యం దందాలకు పాల్పడే ముఠాలు ఎక్కువగా గుంటూరు, వైజాగ్‌కు లారీలు, వ్యాన్లల్లోను తరలిస్తున్నట్టు సమాచారం. రాత్రి వేళల్లో రేషన్ సరకులు సరఫరా చేసే మొదటి 15 రోజుల్లోనే దందాలకు తెర తీస్తున్నారు. కాగా బియ్యం లోడు లారీలు, వ్యానుల్లో తరలించే ఒక ముఠా నేత దెందులూరు మండలం పోతునూరు కేంద్రం పీడీఎస్ బియ్యంను సన్నబియ్యంగా మార్చి ఎగుమతి చేసేవాడు. అతనిపై పలు కేసులు కూడా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా సదరు వ్యక్తి నుంచి బియ్యం సేకరించి పెదపాడు మండలం సత్యవోలులో ఓ మిల్లులో అక్రమంగా పీడీఎస్ బియ్యంను రీ సైక్లింగ్ చేసి హనుమాన్ జంక్షన్ మీదుగా జిల్లాలు దాటించేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అతనిపై నిఘా పెడితే మరికొన్ని అక్రమ నిల్వలు బయటపడే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా పౌరసరఫరాలశాఖ సీఎస్ డీటీల స్థాయిలో అరికట్టే పరిస్థితి లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. నెలనెలా మామూళ్ల మత్తులో సరఫరా పర్యవేక్షణ జరగడం లేదన్న విమర్శలున్నాయి. నాదెండ్ల మనోహర్ ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న ఏలూరు జిల్లాలో రేషన్ పక్కదారి పట్టడం అధికారులకు మింగుడు పడడం లేదు.

కంపుకొడుతోంది..

» డ్రెయిన్లలో పేరుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలు » నిలిచిపోయిన మురుగు » పెరుగుతున్న దోమలు

నగరంలో అపారిశుధ్యం తాండవిస్తోంది. రహదారుల పక్కన మురుగు నీటి నిల్వలు ఉండడం, డ్రెయినేజీల్లో మురుగు నీటితో నిండిపోవడం, డిస్పోజల్స్ వ్యర్థాలతో రహదారులు కంపుకొడుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. దీంతో దోమల బాధలు పెరిగాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు డివిజన్ల వారీగా అధికార, ఉద్యోగులు ఉన్నప్పటికీ పూడికలు డ్రెయినేజీల్లో ఎందుకు ఉంటున్నాయని ప్రశ్నిస్తున్నారు. వ్యర్థాలు, డిస్పోజల్స్ ఎప్పటికప్పుడు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ఉద్యోగులు తగు చర్యలు తీసుకోవాలని, దోమల బెడద నుంచి రక్షించేందుకు ఫాగింగ్ నిర్వహించాలని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

- ఏలూరుకార్పొరేషన్


నగరంలో డ్రెయిన్ల పరిస్థితి


డ్రెయినేజీలో పేరుకున్న వ్యర్థాలు


రోడ్డుపైనే మురుగు

మృత్యుంజయ, నవగ్రహ హోమం

ఏలూరుకార్పొరేషన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): పవరుపేట స్టేషన్ రోడ్డులోని శ్రీధన్వంతరి వైద్య భగవానుడి ఆలయం వద్ద గురువారం సప్తమి తిది సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు గురువారం మహాసౌర, శ్రీ ధన్వంతరి, మృత్యుంజయ, నవగ్రహ హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాళ్ళబండ ఆదినారాయణశర్మ, మిత్ర బృందం భక్తులతో హోమం, అనంతరం పూర్ణాహుతి జరిపించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుని భక్తి సంకీర్తనలు ఆలపించి భజనలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కోరాడ రెడ్డి, బూరాడ పూర్ణచంద్రరావు మిత్ర బృందం భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు. వైద్య భగవానుని నామస్మరణతో ఆలయ ప్రాంతం మార్మోగింది.


పోలీసులను సన్మానించిన దృశ్యం

పోలీసులకు ఘన సన్మానం

ఏలూరుక్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి):జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన ముగ్గురు ఉద్యోగులను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు ఘనంగా సన్మానించారు. ఏలూరు త్రి టౌన్ ఏఎస్‌ఐగా పని చేస్తున్న కె.గోవిందరాజు, కైకలూరు టౌన్ ఏఎస్‌ఐగా పనిచేస్తున్న ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్మడు విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పి.బ్రహ్మయ్యలు గురువారం పదవీ విరమణ చేశారు. వీరిని దుశ్శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆర్ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐ భాస్కరరావు, పోలీసు అధికారుల సంఘ అధ్యక్షుడు ఆర్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.


గోతులు పూడ్చివేస్తున్న గిరిజన యువకులు

ఏజెన్సీలో రోడ్డుపై గోతులు పూడ్చివేత

బుట్టాయగూడెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పి చెప్పి విసిగి వేసారిన ముంజులూరు గ్రామం కొండరెడ్లు రోడ్డుపై ఏర్పడిన గోతులను, కొండవాగు గండ్లను పూడ్చుకున్నారు. మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న ముంజులూరు -వి.ఆర్. గూడెం గ్రామాల మధ్య ఉన్న రోడ్డు పూర్తిగా పాడైంది. ఐటీడీఏ అధికారులకు, ప్రజాప్రతి నిధులకు పలుమార్లు విన్నవించినా అదిగో చేస్తాం,ఇదిగో చేస్తామంటూ రోజులు దాటవేస్తున్నారంటూ గిరిజనులు వాపోయారు. రోడ్డుపై పడిన గోతులు, గండ్లు పెద్దవి కావడంతో ఎంతగా శ్రమదానం చేసినా సమస్య పూర్తి కాలేదు. అధికారులు కూడా స్పందించాలని సర్పంచ్ కె.ముక్కారెడ్డి కోరుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా విద్యాబోధన

ఏలూరు అర్బన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఇంటర్ కళాశాలకు ప్రభుత్వ అనుమతులు తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా హైస్కూలు విద్యను బోధిస్తున్న ఎన్ఆర్ పేటలోని ఓ విద్యాసంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లెనిన్ డిమాండ్ చేశారు. గురువారం సంబంధిత విద్యా సంస్థను సందర్శించిన సంఘ నాయకులు అక్కడ పాఠశాల విద్యను బోధించడాన్ని నిరసిస్తూ కొద్దిసేపు బైఠాయించారు. ఈ విషయాన్ని డీఈవోకు పలుమార్లు తెలియజేసినా పట్టించుకోవడంలేదన్నారు. సంఘ నాయకులు శివాజీ, శివచరణ్, జయంత్ పాల్గొన్నారు.

పెదవేగి ఎంఈవోగా త్రిపుర సుందరీదేవి

దెందులూరు(పెదవేగి) 31(ఆంధ్రజ్యోతి): పెదవేగి మండల విద్యాశాఖ అధికారిగా బి.త్రిపుర సుందరీ దేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెన్త్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు రమేశ్, నాగార్జున, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, శ్రీను, కూమార్, రమణలు ఆమెకు స్వాగతం పలికారు.

ఎలక్ట్రానిక్ పరికరాల వితరణ

ద్వారకాతిరుమల జూలై 31(ఆంధ్రజ్యోతి): ద్వారకా తిరుమల శాఖా గ్రంథాలయానికి గురువారం బెంగళూరు శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్ శిక్షణా సంస్థ ఎలక్ట్రానిక్ పరికరాలు అందజేసింది. గ్రంథాలయ సంస్థ మాస్టర్ ఎన్‌సీహెచ్ రామకృష్ణకి జిల్లా మాస్టర్ ట్రైనర్ డి.సత్యన్నారాయణ చేతుల మీదుగా రెండు కంప్యూటర్లు, స్మార్ట్ టీవీ, మొబైల్ అందజేసినట్టు మాస్టర్ తెలిపారు.

ఏలూరు సొసైటీ చైర్మన్‌గా అశోక్

ఏలూరుటూటౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి):ఏలూరు టౌన్ రైతుల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా అమరావతి అశోక్ నియమితులయ్యారు. ఏలూరులోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణస్వీకారం చేయించారు.

ఆడమిల్లిలో ఉత్సాహంగా తొలి అడుగు

కామవరపుకోట, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆడమిల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం సర్పంచ్ గూడపాటి కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లికి వందనం, దీపం పథకం అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 15వ తేదీ నుంచి మహిళలు ఉచితంగా బస్సుల్లో తిరిగే సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కలుగచేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జిజ్జూరి బాబ్జి, నాయకులు బాలిన చంద్రరావు, ఉయ్యూరు ఉదయ్ కుమార్, నల్లమిల్లి భుజంగరావు, తూంపాటి అబ్రహం, రాచకొండ రత్తయ్య, స్వర్ణాల అనిల్, మోతే ధర్మలింగస్వామి, వేముల మహేంద్ర, నల్లమిల్లి నరేష్, టోకూరి ప్రభాకరరావు, నల్లమిల్లి సత్యనారాయణ, పలివెల గంగాధరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): చాటపర్రు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల సందర్భంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని విద్యుత్ శాఖ అధికారి కేఎం అంబేడ్కర్ తెలిపారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొమడవోలు పరిధిలోని ఆటోనగర్, కోమడవోలు, తూర్పు లాకులు, సాయినగర్, చాటపర్రు- గుడివాడ లంక పరిధిలోగల కోటేశ్వర దుర్గాపురం, తిమ్మారావు గూడెం, మాధవాపురం, చాటపర్రు ఫీడర్ పరిధిలోని చంద్రబాబునాయుడు కాలనీ, ఎస్సీ కాలనీ, బాబు ఖాన్ గూడెం చాటపర్రు రోడ్డు ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. గుడివాక లంక సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొక్కిరాయిలంక, పైడి చింతపాడు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆ శాఖ ఏఈ నరసయ్య తెలిపారు.

బుట్టాయగూడెం మండలంలో..

బుట్టాయగూడెం: విద్యుత్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా బుట్టాయగూడెం, రామారావుపేట సెంటరు సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ నిలిచిపోతుందని జంగారెడ్డిగూడెం విద్యుత్ శాఖ అధికారి పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

జీలుగుమిల్లి: విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని విద్యుత్ శాఖాధికారి పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఉదయం 9 నుంచి 2 గంటల వరకు వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, రాచన్నగూడెం సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

55 కొత్త పింఛన్లు మంజూరు

జీలుగుమిల్లి, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా 55 పింఛన్లు మంజూరైనట్టు ఎంపీడీవో టి.నిఖిల్ మధుశరణ్ చెప్పారు. ఇటీవల పింఛన్ తీసుకుంటూ ఉండగా భర్త మరణిస్తే ఆ పింఛను భార్యకు ఇచ్చేలా మంజూరు చేశారన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్ సచివాలయ సిబ్బంది కలిసి ఆగస్టు 1 నుంచి కొత్త పింఛన్లు ఇస్తారన్నారు. మండలంలో 4,251 మందికి రూ.కోటి 83లక్షల 43వేలు సొమ్ము పంపిణీ స్తామన్నారు.

పంపిణీకి 34 వేల 579 పింఛన్లు సిద్ధం

ఉంగుటూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో కొత్తవాటితో కలిపి మొత్తం 34 వేల 579 పింఛన్లు పంపిణీ చేయనున్నట్టు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు వివరించారు. ఉంగుటూరు మండలంలో 11255, నిడమర్రులో 6086, గణపవరంలో 8540, భీమడోలు మండలంలో 8698 పింఛన్లు అందజేయనున్నారు.

స్కూలు విద్యార్థి సంఘ ఎన్నికలు

ఏలూరు అర్బన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏఆర్‌డీజీకే మున్సిపల్ హైస్కూలు విద్యార్థి సంఘ ఎన్నికలు గురువారం జరిగాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల ప్రక్రియ ఎలా నిర్వహిస్తారో విద్యార్థులకు అవగాహన కోసం పోలింగ్, కౌంటింగ్‌లను సైతం జరిపించామని హెచ్‌ఎం కాంతి జయకుమార్ తెలిపారు. ఎన్నికైన విద్యార్థి నాయకులను అభినందించారు.

మున్సిపల్ కార్పొరేషన్‌లో పదోన్నతులు

ఏలూరుటూటౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఆరుగురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించినట్లు మేయర్ షేక్ నూర్జహాన్ తెలిపారు. హెల్త్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ఎస్.అప్పారావు, బోను రాజులకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి కల్పించారు. బిల్లు కలెక్టర్లుగా పని చేస్తున్న టీ.సునీల్, ఎస్‌కే బాజీ, రికార్డుల అసిస్టెంట్లుగా పని చేస్తున్న టీఎస్.భూపాల్, ఎస్‌కే.నజీర్‌లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. నగర కమిషనర్ భానుప్రతాప్, అడిషనల్ కమిషనర్ చంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మేనేజర్ మూర్తి పాల్గొన్నారు.


నియామక పత్రాలు అందజేస్తున్న మేయర్


మహిళతో ఆపరేషన్ చేసిన వైద్య బృందం

అన్ననాళంలో గడ్డ తొలగింపు

» ఆయుష్‌లో అరుదైన చికిత్స

ఏలూరు అర్బన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అన్ననాళం గడ్డకు తొలిసారిగా మెట్రోస్థాయి వైద్య చికిత్సను ఏలూరు ఆయుష్ హాస్పిటల్‌లో విజయవంతంగా నిర్వహించినట్టు ఆసుపత్రి మేనేజర్ కాశీనాథ్ జాస్తి తెలిపారు. 53 ఏళ్ల మహిళకు జీర్ణకోశంలో అసౌకర్యం ఉండటంతో ఆస్పత్రికి రాగా ఎండోస్కోపీ నిర్వహించగా అన్ననాళంలో గడ్డ ఉన్నట్టు గుర్తించామన్నారు.సాధారణంగా ఇలాంటి కేసులను మెట్రో నగరాలకు రిఫర్ చేస్తారని వివరించారు. దీనికి భిన్నంగా ఏలూరు ఆయుష్ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు, హెపటోబిలియరీ సర్జన్ డాక్టర్ వేమూరి ప్రసన్నకుమార్ నేతృత్వంలోని వైద్య బృందం అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి రోగికి ఆపరేషన్ లేకుండానే చికిత్స చేసినట్టు వివరించారు. నోటి ద్వారా ఎండోస్కోపిక్ పరికరాలను పంపించి గడ్డను పూర్తిగా తొలగించినట్టు వివరించారు. తక్కువ వ్యవధిలోనే పేషెంట్ కోలుకుని డిశ్చార్జి అయ్యారని తెలిపారు. వైద్య బృందంలో అనస్తీషియా డాక్టర్ శ్రీరామ్, తదితరులున్నారు.



స్పేస్ కాలనీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జంగారెడ్డిగూడెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): నాసా నిర్వహించిన స్పేస్ కాలనీ పోటీలలో పాల్గొన్న శ్రీచైతన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రసాద్ బాబు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు ఎస్.రాంబాబు, ఏవో కె.శ్రీనివాస్, డీన్ ఎండీ అస్గర్ అలీ, శివ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకుడు సూరిబాబు

ఘనంగా సూరిబాబు పుట్టిన రోజు వేడుక

జంగారెడ్డిగూడెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు బూరుగుపల్లి సూరిబాబు పుట్టిన రోజు వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. సూరిబాబు కేక్ కట్ చేసి నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా సూరిబాబుకు టీడీపీ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర క్షత్రియ, శెట్టిబలిజ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు, రావూరి కృష్ణ, అబ్బిన దత్తాత్రేయ, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, రాజాన పండు, మద్దిపాటి నాగేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, పాతూరి అంబేడ్కర్, కంపా రాజేంద్ర, చిట్రోజు తాతాజీ, షేక్ యాకూబ్, కోనేటి చంటి పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా

ఏలూరుకార్పొరేషన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో గురువారం ప్రమాదకర స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు వద్దు.. పాత మీటర్లే ముద్దు అనే నినాదంతో నిరసన తెలిపారు. ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు మన్నవ కృష్ణచైతన్య, బండి వెంకటేశ్వరరావు, డి.ఎన్.వి.డి. ప్రసాద్, పళ్ళెం కిషోర్, బద్దా వెంకట్రావు పాల్గొన్నారు.

● చింతలపూడి: స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే వ్యతిరేకించాలని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. రాఘవాపురంలో సంతకాల సేకరణ సందర్భంగా జిల్లా నాయకులు బి.రంగనాథ్, టి.బాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను గతంలో వ్యతిరేకించిన లోకేశ్ ఇప్పుడు వాటిని బిగిస్తున్నప్పటికీ మాట్లాడడంలేదని, వాటి వల్ల అనర్థాలు ఉన్నాయని, దీనిపై ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా ఉంటుందని, అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బి.సత్యనారాయణ, దొంత కృష్ణ, ఎస్.కె.కాలేషా పాల్గొన్నారు.



గ్రామ చావిడి నిరుపయోగం

కామవరపుకోట, జూలై 31(ఆంధ్రజ్యోతి): గ్రామంలో సమస్యలు పరిష్కరించడానికి ప్రధాన వేదికైన చావిడి నిరుపయోగంగా మారింది. తడికలపూడి ఎస్సీ ఏరియాలో ఉన్న ఈ చావిడి ఒకప్పుడు చర్చలు, వాదనలు వినడానికి ప్రధాన వేదికలుగా నిలిచాయి. కాలానుగుణంగా వస్తున్న మార్పుల దృష్ట్యా గ్రామ చావిడిలను పట్టించుకోకపోవడంతో అవి కాస్తా శిథిలమవుతున్నాయి. గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం ఏర్పడటానికి వీటి అవసరం ఎంతో ఉందన్నారు. ఈ చావిడిలను అభివృద్ధి చేయాలంటూ పలువురు భావిస్తున్నారు.

పాఠశాలకు రూ.లక్ష విరాళం

పెదపాడు, జూలై 31(ఆంధ్రజ్యోతి): అప్పనవీడు హైస్కూల్లో ఉపాధ్యాయురాలిగా పని చేసిన మాగంటి అమరావతి ఉద్యోగ విరమణ సన్మానసభ ఘనంగా జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలకు లక్ష రూపాయల విరాళం అందజేసి కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు తెచ్చుకునే విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని దాతలను కోరారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, ఎంఈవోలు సబ్బితి నర్సింహమూర్తి, రవీంద్ర, హెచ్.ఎం. పుష్పావతి పాల్గొన్నారు.

ముగ్గురి అరెస్టు

కామవరపుకోట, జూన్ 31(ఆంధ్రజ్యోతి):వైద్యాధికారి బేబీజాన్ విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. తడికలపూడి ఎస్.ఐ. పి.చెన్నారావు మాట్లాడుతూ కామవరపుకోట వైద్యాధికారి ఫిర్యాదు మేరకు సి.హెచ్.రాజ్ కుమార్, సిహెచ్.తేజ, బి.రఘులను అరెస్టు చేసినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్.ఐ చెన్నారావు తెలిపారు.

రహదారి భద్రతపై అవగాహన

భీమడోలు, జూలై 31(ఆంధ్రజ్యోతి): భీమడోలు పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సి.ఐ. యు. విల్సన్, ఎస్.ఐ. సుధాకర్‌ల నేతృత్వంలో గురువారం విజువల్ పోలీసింగ్‌ను నిర్వహించారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, ఆర్టీసీ బస్సుల ద్వారా సురక్షిత ప్రయాణం చేయాలని ప్రజలకు హితవుపలికారు.

పేకాడుతున్న ఏడుగురిపై కేసు

టి.నర్సాపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): పేకాడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్.ఐ. ఎం.జయబాబు తెలిపారు. వెలగపాడు పంచాయతీ వీరభద్రవరం గ్రామ శివారులో పేకాడుతున్నారనే పక్కా సమాచారంతో తన సిబ్బందితో దాడి చేసి ఏడుగురి నుంచి రూ.43 వేల నగదు, నాలుగు మోటార్ సైకిళ్లు, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఏలూరు క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఏలూరు తూర్పు వీధి సింహాల వీధిలో వెన్నవల్లి తారక రామ్ ప్రసాద్‌కు చెందిన ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో ఇంట్లో ఉన్న వస్తువులు, నగదు, ఫర్నీచర్ మొత్తం కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంట్లో వస్తువులన్నీ దగ్ధమైపోయాయి. సుమారు పది లక్షలకు పైన నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనా వేశారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది

బుట్టాయగూడెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని కె.ఆర్.పురం ఐటీడీఏ పీవో కె.రాములు నాయక్ అన్నారు. తెల్లంవారిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల హెచ్‌ఎం పెను గొండ వసుంధరమ్మ ఉద్యోగ విరమణ సభ గురువారం పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీవో మాట్లాడుతూ 43 ఏళ్ల పాటు హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. హెచ్‌ఎం దంపతులను పీవో శాలువాతో సన్మానించారు. డీడీ శ్రీవిద్య, మేనేజర్ ప్రకాశ్, మొడియం గంగరాజు, సీఈవో శ్రీనివాసరావు, ఎంఈవో బాబూరావు హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా ఉండాలి

ఏలూరు క్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మత్తుపదార్థాలకు అంతా దూరంగా ఉండాలని మానసిక వైద్యురాలు డాక్టర్ కె.అన్నాకోమలి అన్నారు. జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఏలూరు సమీపంలోని శనివారపుపేటలో ఉన్న బాలల సంరక్షణ కేంద్రంలో గురువారం సదస్సు నిర్వహించారు. డాక్టర్ కోమలి మాట్లాడుతూ పత్తుపదార్థాల వల్ల భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. బాలల సంరక్షణ కేంద్రం సూపరింటెండెంట్ పి.శ్రీవల్లి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

టి.నర్సాపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలంలో పాస్టర్లు, క్రైస్తవ సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోలవరం నియోజకవర్గం పాస్టర్ల జేఏసీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ టి.సాయిబాబాను కలిసి వినతిపత్రం అందజేశారు. పోలవరం నియోజకవర్గం పాస్టర్లు, జేఏసీ కార్యదర్శి కురసం నిరీక్షణరావు, మండల కార్యదర్శి కిషోర్, వైస్ ప్రెసిడెంట్ సీహెచ్.హోషయ్యలు, మాట్లాడుతూ పాస్టర్ల సమావేశ మందిరం కోసం స్థలం ఏర్పాటు చేయాలని కోరారు.

'నేడు పెన్షన్లు వందశాతం పంపిణీ చేయాలి'

మండవల్లి జూలై 31(ఆంధ్రజ్యోతి): మండవల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఒకటో తేదీన లబ్ధిదారులందరికీ పెన్షన్లు వందశాతం పంపిణీ చేయాలని సర్పంచ్ మెండా ఝాన్సీ సురేష్‌బాబు తెలిపారు. మండవల్లి గ్రామ సచివాలయంలో గురువారం సర్పంచ్ అధ్యక్షతన సచివాలయం ఉద్యోగస్థులు, ఆశావర్కర్లు, డ్వాక్రా యానిమేటర్లతో సమావేశం నిర్వహించారు. పింఛన్లు త్వరితగతిన పంపిణీ చేయుటకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగస్థులు పాల్గొన్నారు.

'పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్‌ను తగ్గించాలి'

నూజివీడు టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో డ్రాప్ అవుట్స్‌ను తగ్గించేందుకు ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని నూజివీడు ఎంఈవో జమలయ్య అన్నారు. అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. పదో తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఎవరైనా పాఠశాల మానివేస్తే ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా తల్లిదండ్రులను కలిసి తిరిగి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల హెచ్ఎం విజయకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే రైతన్నలకు భరోసా : మంత్రి

నూజివీడు, జూలై 31(ఆంధ్రజ్యోతి):కూటమి ప్రభుత్వంలోనే రైతన్నలకు భరోసా అని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్టు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగస్టు 2వ తేదీ నుంచి అమలుపరచనున్న అన్నదాత సుఖీభవ పథకం వివరాలను గురువారం ఆయన తెలిపారు. తొలి విడతలో కేంద్రం అందజేసిన రూ.2వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు కలిపి మొత్తం రూ.7వేలు అందిస్తామన్నారు. అదేవిధంగా రెండో విడతలో మరో రూ.7వేలు, 3వ విడతలో రూ.6వేలు ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. నూజివీడు నియోజకవర్గంలో 33,405 మంది రైతులు ఖాతాలకు ఆగస్టు 2వ తేదీనే అన్నదాత సుఖీభవ సొమ్ము జమ కానుందన్నారు.

రొయ్యకు ట్రంప్ గండం

అమెరికాకు ఆక్వా ఎగుమతుల్లో గోదావరి జిల్లాలే టాప్



ఆక్వా ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడి డొనాల్డ్ ట్రంప్ ఎఫెక్ట్ భారీగా పడింది. భారత్‌పై 25 శాతం సుంకాలు విధించడంతో ఆక్వా రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనుకానుంది. రొయ్యల ఉత్పత్తులపై ఇప్పటికే టారిఫ్‌తోపాటు, వివిధ రకాల పన్నులన్నీ కలిపి 15 శాతం చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఇది 25 శాతానికి పెరగడంతో ఆ మేరకు అంటే లక్షకు 25 వేల రూపాయలు పన్నులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్‌డీఏ) ఏంటీబయోటిక్ ఆరోగ్య ప్రమాణాలను కఠినతరం చేసింది. దీనివల్ల మందులు ఎక్కువ వాడిన రొయ్యలను తిరస్కరించే ప్రమాదం వుంది. రైతులు, ట్రేడర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

(భీమవరం/ఆకివీడు రూరల్-ఆంధ్రజ్యోతి):

ఆక్వా రంగానికి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు ఆయువుపట్టు. దేశ వ్యాప్తంగా విదేశాలకు ఎగుమతి అయ్యే రొయ్యల్లో మన రెండు జిల్లాల నుంచే సుమారు 60 శాతం ఉత్పత్తి చేస్తున్నారు. వీటి ద్వారా విదేశీ మారకద్రవ్యం రాబట్టడంలో ఈ జిల్లాలు కీలకంగా ఉన్నాయి. అందులో ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ప్రత్యేక స్థానం ఉంది. భీమవరం కేంద్రంగా ప్రఖ్యాతి పొందిన రొయ్యల ప్రోసెసింగ్ యూనిట్‌లు ఉన్నాయి.

ఒడిదుడుకుల్లో ధరలు

ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్ రొయ్య ఉత్పత్తుల ధరలపై పడింది. కొన్ని రోజుల క్రితం 100 కౌంట్ రొయ్యల ధర రూ.260కు కొనుగోలు చేశారు. గురువారం కిలోకు రూ.40 తగ్గిపోయింది. అమెరికాకు 30 నుంచి 40 కౌంట్ రొయ్యలు అత్యధికంగా ఎగుమతి అవుతుంటాయి. ధరలు అధికం. టారిఫ్ పెంపుదలతో కిలోకు రూ.40 వంతున ధరలు తగ్గించేశారు. జిల్లాలో గురువారం 30 కౌంట్ ధర రూ.470లకు కొనుగోలు చేశారు. టారిఫ్‌కంటే ముందు రూ.510లకు రైతుల వద్ద సేకరించేవారు. నాణ్యమైన ఉత్పత్తులనే అమెరికా దిగుమతి చేసుకుంటోంది. టారిఫ్ పెంపు ప్రకటనతో ధరలు తగ్గిపోనున్నాయి. జిల్లా నుంచి అమెరికాకు రొయ్య ఎగుమతి చేయాలంటే 40 రోజుల వ్యవధి పడుతుంది. ఫలితంగా వ్యాపారులు ఇప్పటి నుంచే ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. వాస్తవానికి ఇటీవల కాలంలో రొయ్యకు పాత రోజులు వచ్చాయని అంతా ఆశించారు. ధరల విషయంలో పెరుగుదల కనిపించింది. ఎటువంటి వ్యాధి లేకుండా కౌంట్ వచ్చిన రైతులకు లాభసాటి అయ్యింది. తాజా ప్రకటనతో రొయ్య సాగు కుదుటపడడానికి కొంతసమయం పడుతుందని ఎగుమతిదారులు భా విస్తున్నారు. అమెరికాలోను రొయ్యల ధరలు పెరగనున్నాయి. కాబట్టి కొంత వెసులుబాటు ఉంటుందంటూ ఎగుమతిదారులు ఆశిస్తున్నారు.

కేంద్రం ప్రోత్సాహకాలు ఇవ్వాలి

దేశీయంగా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పిస్తే కొంత మేర గట్టెక్కే అవకాశం ఉంటుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రంగాన్ని పరిశ్రమగా గుర్తించింది. మేత ధరలు తగ్గించింది. రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తోంది. ఆక్వా జోన్‌ను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటోంది. అదే జరిగితే మరింత మంది రైతులకు విద్యుత్ రాయితీ లభిస్తుంది. ఇదే సమయంలో కేంద్రం రాయితీలు కల్పిస్తే అమెరికా విధించిన టారిఫ్ నుంచి గట్టెక్కే అవకాశం ఉందని వ్యాపారులు, రైతులు ఆశిస్తున్నారు. ఒక్కో ప్రాసెసింగ్ యూనిట్‌లో 2000 నుంచి 3000 మంది కార్మికులకు ఉపాధి కల్పి స్తున్నారు. అమెరికా తాజా టారిఫ్‌తో కొంతమేర ఆక్వా పరిశ్రమ ఒడిదు డు కులకు లోను కానుంది. చైనాకు ఎగుమతులు పెంచే అవకాశం ఉంటుంది. అదే జరిగితే చైనా కూడా బేరసారాలకు దిగే అవకాశాలు ఉన్నాయి. మొత్తంగా రొయ్య ధరలు తగ్గుముఖం పడతాయి. రైతులకు గిట్టుబాటు కానట్టయితే సాగు విరమించుకుంటారు. అదే జరిగితే ప్రాసెసింగ్ యూనిట్‌లపై ప్రభావం పడుతుంది.

95 శాతం సాగు రొయ్యలే వినియోగం

- దేశవ్యాప్తంగా ఏటా 10-11 లక్షల టన్నుల రొయ్యలు ఉత్పత్తి అవుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల్లోనే ఆరు లక్షల టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు. అంటే సుమారు 60 శాతం ఉత్పత్తులు ఈ రెండు జిల్లాల నుంచే వెళుతున్నాయి.
- ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా సాగు చేసిన రొయ్యలనే 95 శాతం మంది వినియోగిస్తున్నారు. సముద్రం నుంచి ఉత్పత్తి అయ్యే రొయ్యల వినియోగం కేవలం ఐదు శాతం మాత్రమే ఉంది.
- పశ్చిమ గోదా వరి జిల్లాలోనే మూడు లక్షల టన్నుల రొయ్యల ఉత్పత్తి జరుగుతోంది. అందులో అమెరికాకు 70 శాతం, చైనాకు 30 శాతం ఎగుమతి అవుతున్నాయి.

భూ ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు

ముసునూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొర్లకుంట రెవెన్యూ పరిధిలో ఉన్న తాళ్ళవల్లిలో భూఆక్రమణపై బాధిత రైతు దాచేపల్లి మురళీకృష్ణ గురువారం ముసునూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రీ సర్వే నెంబరు 39/2లో మొత్తం 9.50ఎకరాల భూమిలో మామిడి తోట ఉంది. ఈ తోటను చేసేందుకు జంగంగూడెం శివారు యానాదికాలనీకి చెందిన తలపుల ఆంజనేయులు అనే వ్యక్తిని పెట్టుకున్నట్లు రైతు తెలిపాడు. జూలైన 30న ఉదయం తోటలో పనిచేసేందుకు పాలేరు ఆంజనేయులు వెళ్లగా కొంతభూమి దున్ని ఉండడం చూసి, రైతుకు తెలియజేశాడు. రాత్రికి రాత్రే తోటలో దక్షిణ దిశగా ఉన్న సూమారు 15 సెంట్లు భూమిలో మూడు మామిడిచెట్లు, నాలుగు టేకు చెట్లు తొలగించి తస్కరించారని బాధిత రైతు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై విచారించగా నూజివీడు మండలం తుక్కులూరు గ్రామానికి చెందిన ఓ నాయకుడు ఈ ఆక్రమణకు పాల్పడినట్లు తెలిసిందని రైతు తెలిపాడు. ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ ఎం.చిరంజీవికి బాధిత రైతు ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సుఖీభవ.. సిద్ధం

(5వ పేజీ తరువాయి)

రైతులకు కేంద్రం అందించే రూ.2 వేలు, రాష్ట్రవాటా మరో రూ.5 వేలు కలిపి ఒక్కొక్కరి ఏడు వేల చొప్పున రూ.111 కోట్ల 52 లక్షల 61 వేలు వారి ఖాతాలో జమ చేయబోతున్నారు. 84 మంది రైతులు ఇప్పటికి ఈకేవైసీకి దూరంగానే ఉన్నారు.

పెట్టుబడి సాయం అందుకోండి : మంత్రి కొలుసు

అర్హులైన రైతులందరికి అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్రం అందించే రూ.2వేలుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం మరో ఐదు వేలు జోడించి ఏడువేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలి చ్చారు. నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులను సమన్వయ పరచి ఒక పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహిస్తాం. దీనికి అందరూ సహకరించాలి.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 118, 129
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475

వేళకు రారాయె !

ప్రభుత్వ కార్యాలయాల్లో సమయ పాలనపై ఆంధ్రజ్యోతి విజిట్

కైకలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన పాటించడం లేదు. నియోజకవర్గ కేంద్రాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలు కొన్నింటిని 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేసింది. ఉదయం 11 గంటలైనప్పటికీ మండల కార్యాలయాల్లో అధికారులు విధులకు హాజరుకాలేదు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ 11 గంటలైనా విధులకు హాజరు కాలేదు. ఎంఈవో 11 గంటలు దాటినా కార్యాలయానికి రాలేదు. కైకలూరు 3వ వార్డు సచివాలయంలో 10 గంటలకు హాజరు కావాల్సి ఉండగా 11 గంటలు దాటినా పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, సిబ్బంది ఎవరూ విధులకు హాజరుకాలేదు. ఆ సమయంలో పలు అవసరాలపై వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో లేకపోవడంతో తిరిగివెళ్లిపోయారు. ఉదయం 10 గంటలు సమయానికి ఆయా కార్యాలయాల్లో ఫేస్‌యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో విధులకు హాజరైనట్టు చూపించాల్సిన అధికారులు 11 గంటలు దాటినా విధులకు హాజరుకాలేదు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపించడంతో వారి ఇష్టానుసారంగా వచ్చి వెళ్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు సమయపాలనపై ప్రత్యేకంగా దృష్టిసారించి నిబంధనల మేరకు విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నెల రోజులుగా డీవైఈవో సీటు ఖాళీ

నూజివీడు టౌన్: నూజివీడు డివిజన్ పరిధిలో విద్యా సంబంధ విషయాలను పర్యవేక్షించాల్సిన డీవైఈవో సీటు ఖాళీగా ఉంది. నూజివీడు కార్యాలయాన్ని ఆంధ్రజ్యోతి విజిట్ చేయగా నెల రోజులుగా డీవైఈవో సీటు ఖాళీగానే ఉన్న విషయం తెలిసింది. గత నెల 30న నూజివీడులో పనిచేస్తున్న సేవియా నాయక్ పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో ఎవరిని నియమించకపోవడంతో సీటు ఖాళీగా ఉంది.

ప్రైవేటు హస్తాల్లో నూజివీడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

నూజివీడు : నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రైవేటు వ్యక్తుల కనుసన్నల్లోనే నడుస్తుందని ఆరోపణలు ఉన్నాయి. గురువారం ఆంధ్రజ్యోతి ఈ విషయమై పరిశీలన చేయగా పలువురు ప్రైవేటు వ్యక్తులు దర్జాగా ఆఫీస్‌శాఖలో ఆసీనులై అధికారిక కంప్యూటర్లపై పనులు చేస్తూ కనిపించారు. వాస్తవంగా ఇక్కడ సబ్ రిజిస్ట్రార్‌తో పాటు ప్రభుత్వ సిబ్బంది పనిచేస్తుండగా వీరికి అదనంగా మరో 8 మంది ప్రైవేటు వ్యక్తులు అనధికారికంగా ఉద్యోగాలు చేస్తున్నట్టు సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్కరిని రోజుకు రూ.1000 నుంచి రూ.2000 వరకు చెల్లించి విధుల్లోకి తీసుకున్నట్లు సమాచారం.



ఎంఈవో కార్యాలయంలో ఉదయం 11గంటలైనా విధులకు హాజరుకాని ఎంఈవో



కైకలూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు



నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల హడావుడి



రాచపట్నంలో డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కామినేని

డ్రెయిన్లపై ఆక్రమణలు తొలగించాలి

కైకలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): డ్రెయిన్లపై ఆక్రమణలను తొలగించి ముంపు నివారణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం రాచపట్నం, వరహాపట్నం గ్రామాల్లో డ్రెయిన్ల తవ్వకం పనులను ఆయన పరిశీలించారు. డ్రెయిన్లపై ఆక్రమణలను తొలగించి తవ్వకాలు చేపట్టడం పట్ల రాచపట్నం గ్రామస్థులను అభినందించారు. నాలుగురోడ్ల కూడలిలో సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులను మధ్యలో నిలిపివేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రెయిన్ నిర్మాణం చేసి పైన మూతలు వేయకపోవడం, పనులు మధ్యలో నిలిచిపోవడం పట్ల ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను తక్షణమే పనులు చేపట్టాలని ఆదేశించారు. సర్పంచ్‌లు అల్లూరి మంగారావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉప్పలపాటి జయదేవకుమార్, మాజీ సర్పంచ్ బోయిన శ్రీనివాసరావు, మాడెం కృష్ణారావు, అల్లూరి సత్యనారాయణ, భట్రాజు శ్రీను, కట్టా శ్రీను, వీఆర్వో బాబి, తదితరులు పాల్గొన్నారు.



చెక్‌ను అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

హెచ్‌ఎంలు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

ఆగిరిపల్లి, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రధానోపాధ్యాయుడిలో నాయకత్వ లక్షణాలు ఉంటే పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుందని ఏలూరు సమగ్రశిక్ష ఏఎంవో రెడ్డి రామారావు అన్నారు. గురువారం తోటపల్లిలోని హిల్ స్కూల్‌లో హెచ్‌ఎంల రెండో బ్యాచ్‌కు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల నాయకత్వం, అభివృద్ధి లక్షణాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగితేనే విద్యార్థులు విజేతలుగా మారగలరన్నారు. శిక్షణలో పాల్గొన్న హెచ్‌ఎంలు, హిల్ స్కూల్ విద్యార్థుల అభివృద్ధికి సహాయార్థంగా పాఠశాల సీఈవో కూరపాటి అజయ్‌కుమార్, హిల్ స్కూల్ సెక్రటరీ తాతినేని లక్ష్మీలకు రూ.1,02,500 అందజేశారు. కార్యక్రమంలో కోర్స్ కో-ఆర్డినేటర్ కె.ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన మోతాదులోనే ఎరువులు వాడాలి

చాట్రాయి, జూలై 31(ఆంధ్రజ్యోతి): రైతులు అవసరమైన మోతాదులోనే ఎరువులు పురుగు మందులు వాడాలని జిల్లా రిసోర్స్ సెంటర్ వ్యవసాయాధికారి ఎస్.ఉషాకుమారి, నూజివీడు ఏడీఏ విద్యాసాగర్ సూచించారు. మండలంలోని ఆరుగొలనుపేటలో వరిలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ ఎక్కువ మోతాదులో కలుపు మందులు వాడరాదన్నారు. అగ్నాస్త్రం, నీమాస్త్రం తయారీ డెమో ద్వారా రైతులకు చూపించారు. ఏవో శివశంకర్, మండల టీడీపీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, సర్పంచ్ అప్పిరెడ్డి, పి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యంపై విజిలెన్స్!

(5వ పేజీ తరువాయి)

కొందరు డీలర్లు, హాకర్లు కొంటున్నారు. వీటిని మాఫియా కిలో రూ.18కు కొనుగోలు చేస్తోంది. ఈ ముఠా కొందరు మిల్లర్లు, ఎగుమతిదారులు, ఇతర వ్యక్తులకు రూ.26 చొపున విక్రయి స్తోంది. ప్రస్తుతం కాకినాడ పోర్టులో పచ్చిబియ్యం ఎగుమతులు మందగించడంతో ఇతర పోర్టులకు తరలిస్తున్నారు.

రూట్ మార్చేశారు..

కాకినాడ పోర్టుకు నిల్వలు మందగించడంతో రేషన్ బియ్యం దందాలకు పాల్పడే ముఠాలు ఎక్కువగా గుంటూరు, వైజాగ్‌కు లారీలు, వ్యాన్లల్లోను తరలిస్తున్నట్టు సమాచారం. రాత్రి వేళల్లో రేషన్ సరకులు సరఫరా చేసే మొదటి 15 రోజుల్లోనే దందాలకు తెర తీస్తున్నారు. కాగా బియ్యం లోడు లారీలు, వ్యానుల్లో తరలించే ఒక ముఠా నేత దెందులూరు మండలం పోతునూరు కేంద్రం పీడీఎస్ బియ్యంను సన్నబియ్యంగా మార్చి ఎగుమతి చేసేవాడు. అతనిపై పలు కేసులు కూడా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా సదరు వ్యక్తి నుంచి బియ్యం సేకరించి పెదపాడు మండలం సత్యవోలులో ఓ మిల్లులో అక్రమంగా పీడీఎస్ బియ్యంను రీ సైక్లింగ్ చేసి హనుమాన్ జంక్షన్ మీదుగా జిల్లాలు దాటించేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అతనిపై నిఘా పెడితే మరికొన్ని అక్రమ నిల్వలు బయటపడే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా పౌరసరఫరాలశాఖ సీఎస్ డీటీల స్థాయిలో అరికట్టే పరిస్థితి లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. నెలనెలా మామూళ్ల మత్తులో సరఫరా పర్యవేక్షణ జరగడం లేదన్న విమర్శలున్నాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఏలూరు జిల్లాలో రేషన్ పక్కదారి పట్టడం అధికారులకు మింగుడు పడడం లేదు.

'పేదల అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం'

కలిదిండి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పేదల అభివృద్ధే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకులు వలవల రామారావు అన్నారు. గురువారం కోరుకొల్లులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నున్న సుబ్రహ్మణ్యం, మాజీ వైస్ ఎంపీపీ ఆమజాల బాబులు, పార్టీ గ్రామ అధ్యక్షుడు చెన్నంశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నల్లిబోయిన భోగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి వలవల రాజేష్, ఆత్మ మాజీ చైర్మన్ సీహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

●ముదినేపల్లి : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలుగు యువత కైకలూరు నియోజకవర్గ అధ్యక్షుడు దావు నాగరాజు అన్నారు. అల్లూరులో గురువారం టీడీపీ నాయకులతో కలిసి 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు ఆసరి శ్రీను, పత్తి శివశంకర్, కాసాని బాలయేసు, బొమ్మన బోయిన వెంకటరత్నం, నీలిపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



అల్లూరులో కరపత్రాలు అందిస్తున్న తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజు తదితరులు

రీసర్వేలో జాయింట్ భూముల సమస్యలు పరిష్కరిస్తాం

ముసునూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో జరుగుతున్న రీసర్వేలో భూముల జాయింట్ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తహసీల్దార్ దాసరి ప్రశాంతి అన్నారు. గోపవరం రెవెన్యూ పరిధిలో పూర్వం జరిగిన రీసర్వేకు సంబంధించి వచ్చిన 166 ఏల్‌పీఎం జాయింట్స్‌పై గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏల్‌పీఎం జాయింట్స్ వల్ల సమస్యలు ఉన్న 20మంది రైతులు తహసీల్దార్‌కు దరఖాస్తులు సమర్పించారు. వీటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కేవీ రమణ, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

కైకలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సెల్ ఫోన్ వ్యామోహంతో ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోతున్నారని కైకలూరు రూరల్ ఎస్ఐ వి.రాంబాబు అన్నారు. గురువారం భుజబలపట్నం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్‌క్రైం, సోషల్‌మీడియా వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ సమయం పుస్తకాలతో గడపాలని సోషల్‌మీడియా, సెల్‌ఫోన్ వినియోగాన్ని మానకోవాలన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తెలిస్తే టోల్‌ఫ్రీ నంబరు 1930 ఫోన్ చేయాలన్నారు. విద్యార్థినులకు ఏమైనా ఇబ్బందులుంటే శక్తిటీం సభ్యులు వస్తారన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ముగిసిన సర్టిఫికెట్ కోర్సుల శిక్షణ తరగతులు

కైకలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): సర్టిఫికెట్ కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీలత అన్నారు. కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత 15 రోజులుగా విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా 15 రోజులుగా ఇచ్చిన శిక్షణా తరగతుల్లో కమ్యునికేషన్ స్కిల్స్ ఇంగ్లీష్ గ్రామర్, కంప్యూటర్‌పై ఇచ్చిన శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోర్సు సమన్వయకర్త డాక్టర్ అడపా కేధారి అన్నారు. ఈ కోర్సులో శిక్షణ పొందిన 60 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అధ్యాపకులు నున్న శ్రీనివాసు, డాక్టర్ జాలబాబు, డాక్టర్ పాల్‌దివాకర్, పి.రవి, పాల్గొన్నారు.

నూజివీడులో జోరుగా జూదాలు / అధికార పార్టీ చోటా నాయకులే నిర్వాహకులు !

నూజివీడు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నూజివీడు నియోజకవర్గంలో పది రోజుల నుంచి జోరుగా జూదాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. నియోజకవరంలో మండలాల వారీగా జూదాలు నిర్వహణ పంచుకున్నట్లుగా కనిపిస్తోంది. ముసునూరు, చాట్రాయి మండలాల్లో కోడి పందేలు, ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లోని పలు గ్రామాల్లో పేకాట జోరుగా సాగుతున్నాయి. ఈ పోటీలకు నూజివీడు నియోజకవర్గంతో పాటు ఏలూరు, గుడివాడ, చింతలపూడి, గన్నవరం, మచిలీపట్నం, అవనిగడ్డ ప్రాంతాల నుంచి జూదరులు పెద్ద సంఖ్యలోనే హాజరవుతున్నట్టు సమాచారం. ఈ జూదాల నిర్వాహకులు అందరూ స్థానిక అధికార పార్టీకి చెందిన చోటామోటా నాయకులు కావడం విశేషం. ఈ పోటీలను నిర్వాహకులు రోజుకు ఒక గ్రామంలో పామాయిల్, మామిడి తోటల్లో రహస్యంగా నిర్వహిస్తూ ప్రజల జేబులను కొల్లగొడుతున్నారు. ఈ జూదాల నిర్వాహకులు అందరూ నియోజకవర్గ శాసనసభ్యుడు మంత్రి కె.పార్థసారథి ఇలాకాలోని వారు కావడంతో పోలీసులు పూర్తి సహకారంతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి పాటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గురువారం కూటమి ప్రభుత్వంలోని మిత్రపక్షమైన స్థానిక జనసైనికుడు ఒకరు సోషల్ మీడియాలో నూజివీడు నియోజకవర్గంలో జరుగుతున్న ఈ జూదాలను అరికట్టాలని పోలీసులకు చేసిన విజ్ఞప్తి నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. ఐదు రోజుల నుంచి పలు జిల్లాల పర్యటనలో ఉన్న మంత్రి సారథి శుక్రవారం నూజివీడు రానున్నట్లు సమాచారం. ఈ జూదాల నిర్వాహణపై ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

రేపటి నుంచి గంగానమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠోత్సవాలు

ముదినేపల్లి,జూలై31(ఆంధ్రజ్యోతి): గురజ గ్రామంలో గంగానమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు ఆగస్టు రెండో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. పురా తన అమ్మవారి ఆలయ స్థానంలో దాతల విరాళాలు సుమారు రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన ఆలయం లో 4న అమ్మవారు, పోతురాజు స్వామి, నాగబంధ, సింహవాహన విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. రెండో తేదీన గోపూజ, విఘ్నేశ్వరపూజ, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణ, 3న వాస్తు పూజ, జలాధివాసం, క్షీరాధివాసం, 4న ఉదయం విగ్రహాల ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు జరు గుతాయి. అనంతరం అన్నసమారాధన నిర్వ హిస్తారు. గ్రామానికి చెందిన అడుసుమిల్లి సత్య ప్రసాద్ విగ్రహాలను, టీడీపీ ఏపీ లీగల్ సెల్ సలహాదారు శాఖమూరి రేవతి ఇత్తడి తొడుగులను, ఉప్పలపాటి శ్రీనాథ్ యంత్రా లు, కలశాలను విరాళంగా ఇచ్చారు. దేవస్థా నం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యెర్నేని వెంకటసుబ్బారావు, కార్యదర్శి వీరశెట్టి నాగ మల్లేశ్వరరావు, కోశాధికారి జాస్తి వెంకటేశ్వరరావు, సభ్యులు అడుసుమిల్లి రామ కృష్ణ, ఉప్పలపాటి ప్రవీణ్ ప్రతిష్ఠోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



గురజలో నిర్మించిన గంగానమ్మ ఆలయం(ఇన్‌సెట్‌లో) గంగానమ్మ విగ్రహం

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

నూజివీడు టౌన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : నూజివీడు మండలం పాత రావిచర్ల మండల పరిషత్ పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన అధికార ప్రతినిధి, హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు ఎం.శివరామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. జనసేన మండల పార్టీ కార్యదర్శి తోట మల్లేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ కె.రమేష్, గ్రామస్థులు తోట బలరాం దుర్గారావు, కొన్నగుంట రాంబాబు పాల్గొన్నారు.

ఆలయాల్లో నరసాపురం ఎమ్మెల్యే నాయకర్ పూజలు

కైకలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): కైకలూరు శ్యామలాంబ అమ్మవారిని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో వీఎన్‌కే శేఖర్ స్వాగతం పలకగా అర్చకులు భీమకిషోర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కైకలూరు షిర్డి సాయి ధ్యాన మందిరంలో ఎమ్మెల్యే దంపతులు పూజలు చేశారు. ధ్యాన మందిరం కమిటీ అధ్యక్షుడు కొనిజేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి శేషవస్త్రాలతో సత్కరించారు. కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వరహాపట్నంలో క్లోరినేషన్ పనులు

కైకలూరు, జూలై31(ఆంధ్రజ్యోతి): వరహాపట్నంలో శానిటైజేషన్ పనులను గురువారం నిర్వహించారు. కైకలూరు మండలం సీతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రహదారి వెంబడి మురుగు గుంటల్లో బ్లీచింగ్, సున్నం చల్లించారు. నివాసగృహాల వద్ద మురుగు నీరు నిల్వ లేకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎంపీహెచ్ఎస్ రహీం, ఎఎన్ఎం దీప్తి, ఆశావర్కర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

కైకలూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.పంకజ్‌కుమార్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం కైకలూరులోని ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న గ్రంథాలయాల స్థితిగతులు వాటికి కావాల్సిన మౌలిక వసతులకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదికలను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో డి.రామారావు, హెచ్ఎం కె.విష్ణుమూర్తి, పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ముసునూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): బాలిక అదృశ్యంపై ముసునూరు పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎం.చిరంజీవి తెలిపిన వివరాలివి.. మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలిక ఈనెల జూలై 29వ తేదీన నూజివీడులో ఉన్న మదుమల్లి తాతయ్య బాలికల జూనియర్ కాలేజీలో సర్టిఫికెట్లు తెచ్చుకునేందుకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్ల వద్ద ఆచూకీ రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన జి.కిరణ్ అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఎక్సైజ్ దాడి.. మహిళ అరెస్ట్

చాట్రాయి, జూలై 31(ఆంధ్రజ్యోతి): గతంలో ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన పోలవరం గ్రామానికి చెందిన సాదరబోయన మరియమ్మను గురువారం అరెస్ట్ చేశామని ఎక్సైజ్ సిఐ మస్తానయ్య తెలిపారు. ఆమెను తిరువూరు కోర్టులో హాజరుపర్చామన్నారు. నూజివీడు పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించినా, సారా తయారీ అమ్మకాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.